रजिस्ट्री सं. डी-२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య. డి-221

मूल्य रू. २०-००
Price Rs.20-00
మూల్యము : రూ. 20-00

# भारत का राजपत्र
# The Gazette of India
భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ
भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1
प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १. | नई दिल्ली | गुरुवार | १५ एप्रिल, २०२१ | फाल्गुण | खंण्ड २९ |
| No.1 | New Delhi | Thursday | 15 April, 2021 | Phalguna | Vol. 29 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | గురువారము | 15 ఏప్రిల్, 2021 | ఫాల్గుణ | సంపుటము 29 |

MINISTRY OF LAW AND JUSTICE
(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 13th March, 2021

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Petroleum and Natural Gas Regulatory Board Act, 2006 [Act No.19 of 2006], (2) The Integrated Goods and Services Tax Act, 2017 [Act No.13 of 2017], (3) The Goods and Services Tax (Compensation to States) Act, 2017 [Act No.15 of 2017] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

### (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) పెట్రోలియం మరియు సహజవాయువును క్రమబద్ధముచేయు బోర్డు చట్టము, 2006 (2006లోని 19వ చట్టము), (2) ఏకీకృత వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 (2017లోని 13వ చట్టము), (3) వస్తువులు మరియు సేవల పన్ను (రాజ్యములకు నష్టపరిహారము) చట్టము, 2017 (2017లోని 15వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

బదులుగా

# ఏకీకృత వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017

## (2017లోని 13వది)

**(12 ఏప్రిల్, 2017)**

**కేంద్ర ప్రభుత్వముచే చేయబడు వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి అంతర్ రాజ్య సరఫరాపై పన్ను విధించి మరియు వసూలు చేయుటకు మరియు అందుకు సంబంధించిన లేదా ఆనుషంగికమైన విషయములను నిబంధించుటకైన చట్టము.**

భారత గణరాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

## అధ్యాయము - I

## ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఏకీకృత వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, జమ్మూ మరియు కాశ్మీరు రాజ్యము మినహా* యావత్ భారతదేశమునకు విస్తరించవలెను.

(3) ఇది, కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన[1] అమలులోనికి రావలెను:

అయితే, ఈ చట్టము యొక్క వేరు వేరు నిబంధనలకు వేరువేరు తేదీలను నియతము చేయవచ్చును. మరియు ఈ చట్టము యొక్క ప్రారంభమునకు ఏదేని అట్టి నిబంధనలో చేయబడిన ఏదేని నిర్దేశము ఆ నిబంధన అమలులోనికి వచ్చుటకైన నిర్దేశముగా అన్వయించుకొనవలెను.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరబడిననే తప్ప,-

(1) "కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము" అనగా కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 అని అర్థము;

(2) "కేంద్ర పన్ను" అనగా కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము క్రింద విధించబడి మరియు వసూలు చేయబడు పన్ను అని అర్థము;

---

1. 22 జూన్, 2017, పరిచ్ఛేదములు 1,2,3,14,20 మరియు 22 కొరకు, అధిసూచన నెం.జీ.ఎస్.ఆర్. 603 (ఈ), తేదీ 19 జూన్, 2017 ద్వారా, భారత అధికారిక రాజపత్రము, అసాధారణ, భాగము-II, పరిచ్ఛేదము 3 (i) చూడుము.
1 జులై 2017, పరిచ్ఛేదములు 4 నుండి 13,16 నుండి 19,21,23 నుండి 25 కొరకు, అధిసూచన నెం.జీ.ఎస్.ఆర్.662(ఈ), తేదీ 28 జూన్, 2017 ద్వారా, భారత అధికారిక రాజపత్రము, అసాధారణ, భాగము-II, పరిచ్ఛేదము 3 (i) చూడుము.

* అధిసూచన నెం.ఎస్.ఓ.3912(ఈ), తేదీ అక్టోబరు 30, 2019 ద్వారా, ఈ చట్టము జమ్మూ మరియు కాశ్మీరు సంఘ రాజ్య క్షేత్రమునకు మరియు లద్దాఖ్ సంఘ రాజ్య క్షేత్రమునకు వర్తించును.

(3) "నిరంతర ప్రయాణము" అనగా సేవ యొక్క సరఫరాదారు ఒకరి ద్వారాగాని లేదా ఒకరికంటె ఎక్కువ మంది సేవ యొక్క సరఫరాదారుల తరపున పనిచేయు ఏజెంటు ద్వారా అదే సమయములో ఒకే టిక్కెటు లేదా ఒకటి కంటె ఎక్కువ టిక్కెట్లు లేదా ఇన్వాయిస్‌లు జారీ చేయబడిన ప్రయాణము అని అర్థము. మరియు ఒకటి లేదా అంతకంటె ఎక్కువ విడిగా టిక్కెట్లు లేదా ఇన్వాయిస్‌లు జారీ చేయబడిన ప్రయాణము యొక్క ఏవేని భాగముల మధ్య ఎటువంటి విరామము లేకుండా చూచుట చేరియుండును.

__విశదీకరణ :__ ఈ ఖండము నిమిత్తము "విరామము" అనగా, ఒక ప్రయాణీకుడు మరొక వాహనమునకు మారుటకు లేదా మరికొంత కాలావధి తరువాత తన ప్రయాణమును తిరిగి కొనసాగించు ఉద్దేశముతో సదరు ప్రయాణము మధ్యలో దిగి కొంత కాలావధి వరకు ఆగివుండు స్థలము అని అర్థము;

(4) "భారత కస్టమ్స్ సరిహద్దులు" అనగా కస్టమ్స్ చట్టము, 1962 యొక్క 2వ పరిచ్ఛేదములో నిర్వచించబడినట్టి కస్టమ్స్ ప్రాంతపు హద్దులు అని అర్థము; 1962లోని 52వది.

(5) "వస్తువుల ఎగుమతి" వ్యాకరణ రూపాంతరములతోను మరియు సజాతీయ పద బంధములతోను, భారతదేశపు వెలుపలి ప్రదేశమునకు భారతదేశము నుండి వస్తువులను తీసుకొని వెళ్లుట అని అర్థము;

(6) ఈ క్రింది సందర్భములలో "ఎగుమతి సేవలు" అనగా ఏదేని సేవను సమకూర్చుట,-

(i) సేవ యొక్క సరఫరాదారు భారతదేశములో ఉన్నప్పుడు;

(ii) సేవా స్వీకర్త భారతదేశము వెలుపల ఉన్నప్పుడు;

(iii) సేవలు సరఫరాచేయు స్థలము భారతదేశము వెలుపల ఉన్నప్పుడు;

(iv) సేవ యొక్క సరఫరాదారుచే స్వీకరించబడునట్టి సేవకు చెల్లించే సైకము మార్చుకోదగిన విదేశీ మారకపు పద్ధతిలో ఉన్నప్పుడు [1][లేదా భారతీయ రూపాయలలో భారతీయ రిజర్వు బ్యాంకుచే అనుమతించినపుడు]; మరియు

(v) 8వ పరిచ్ఛేదములోని విశదీకరణ-1 ననుసరించి సేవా సరఫరాదారు మరియు సేవా స్వీకర్త ప్రత్యేకమైన వ్యక్తి యొక్క స్థాపనలు మాత్రమే కానపుడు;

(7) "స్థిరమైన సంస్థ" అనగా సేవలను సరఫరా చేయుటకు లేదా దాని సొంత అవసరముల కొరకు సేవలను స్వీకరించడానికి మరియు వినియోగించుకొనుటకు మానవ మరియు సాంకేతిక వనరుల పరముగా తగిన స్థాయిలో శాశ్వతత్వం మరియు తగిన నిర్మాణాన్ని కలిగివుండు స్థలము (రిజిస్ట్రీకృత వ్యాపార స్థలము కానట్టి ఇతరమైన) అని అర్థము;

---

1. 2018లోని 32వ చట్టము, పరిచ్ఛేదము 2 ద్వారా చొప్పించబడినది (1-2-2019 నుండి అమలులోనికి వచ్చును).

(8) "వస్తువులు మరియు సేవల పన్ను (రాజ్యములకు నష్టపరిహార) చట్టము" అనగా వస్తువులు మరియు సేవల పన్ను (రాజ్యములకు నష్టపరిహార) చట్టము, 2017(2017లోని 15వది) అని అర్థము;

(9) "ప్రభుత్వము" అనగా కేంద్ర ప్రభుత్వము అని అర్థము;

(10) "వస్తువుల దిగుమతి" వ్యాకరణ రూపాంతరములతోను మరియు సజాతీయ పదబంధములతోను, భారతదేశపు వెలుపలి ప్రదేశము నుండి, భారతదేశములోకి వస్తువులను తీసుకొని వచ్చుట అని అర్థము;

(11) ఈ క్రింది సందర్భములలో "సేవల దిగుమతి" ఏదేని సేవను దిగుమతి చేసుకొనుట,-

(i) సేవ యొక్క సరఫరాదారు భారతదేశము వెలుపల ఉన్నప్పుడు;

(ii) సేవా స్వీకర్త భారతదేశములో ఉన్నప్పుడు; మరియు

(iii) సేవ యొక్క సరఫరా స్థలము భారతదేశములో ఉన్నప్పుడు;

(12) "ఏకీకృత పన్ను" అనగా ఈ చట్టము క్రింద విధించబడు ఏకీకృత వస్తువులు మరియు సేవల పన్ను అని అర్థము;

(13) "మధ్యవర్తి" అనగా ఏ పేరుతో పిలువబడినను బ్రోకరు, ఏజెంటు లేదా ఎవరేని ఇతర వ్యక్తి ఈయన ఇద్దరు లేదా అంతకంటె ఎక్కువ వ్యక్తుల మధ్య వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరా లేదా ప్రతిభూతులు ఏర్పాటుచేయు లేదా సౌకర్యములు కలిగించును అయితే తన స్వంతానికి అట్టి వస్తువులు లేదా సేవలు లేదా రెండింటిని లేదా ప్రతిభూతులను సరఫరాచేయు వ్యక్తి చేరియుండరు;

(14) "సేవల స్వీకర్త యొక్క ప్రదేశము" అనగా,-

(ఎ) రిజిస్ట్రీకరణ పొందిన వ్యాపార స్థలము వద్ద సరఫరాను స్వీకరించినపుడు అట్టి వ్యాపార స్థలము యొక్క ప్రదేశము;

(బి) రిజిస్ట్రీకరణ పొందిన వ్యాపార స్థలము వద్ద కాకుండా ఇతర స్థలము వద్ద సరఫరాను స్వీకరించినపుడు (ఒక స్థిరమైన సంస్థ మరెక్కడైనను), అట్టి స్థిరమైన సంస్థ యొక్క ప్రదేశము;

(సి) ఒకటి కంటె ఎక్కువ సంస్థల వద్ద సరఫరాను స్వీకరించినపుడు అట్టి వ్యాపార స్థలము లేదా స్థిరమైన సంస్థ, సరఫరా రశీదుతో నేరుగా సంబంధము కలిగి ఉన్న సంస్థ యొక్క ప్రదేశము; మరియు

(డి) అట్టి స్థలములేవీలేనపుడు, స్వీకర్త యొక్క సాధారణ నివాస స్థలము యొక్క ప్రదేశము;

(15) "సేవల సరఫరాదారుని ప్రదేశము" అనగా:-

(ఎ) రిజిస్ట్రీకరణ చేయబడిన వ్యాపారము యొక్క స్థలము నుండి సరఫరా చేయబడినపుడు, అట్టి వ్యాపార స్థలము నిర్దేశిత స్థలము అని అర్థము;

(బి) రిజిస్ట్రీకరణ చేయబడిన వ్యాపారము యొక్క స్థలము కాకుండా వేరేచోట గల స్థిరమైన సంస్థ మరి ఎక్కడైన ఉన్న ఇతర స్థలము నుండి సరఫరా చేయబడినపుడు అట్టి స్థిరమైన సంస్థ యొక్క ప్రదేశము;

(సి) ఒకటి కంటే ఎక్కువ సంస్థల నుండి సరఫరా చేసినపుడు అట్టి వ్యాపార స్థలము లేదా స్థిరమైన సంస్థ, సరఫరా నిబంధనతో నేరుగా సంబంధము కలిగివున్న సంస్థ యొక్క ప్రదేశము; మరియు

(డి) అట్టి స్థలములేవీ లేనపుడు, సరఫరాదారు యొక్క సాధారణ నివాస స్థలము యొక్క ప్రదేశము;

(16) "పన్ను విధించబడని ఆన్‌లైను స్వీకర్త" అనగా పన్ను విధించబడదగు రాజ్యక్షేత్రములో గల ఏదేని ప్రభుత్వ, స్థానిక ప్రాధికార సంస్థ, ప్రభుత్వ ప్రాధికార సంస్థ, వైయక్తిక వ్యక్తి లేదా రిజిస్ట్రీకృతము కాని ఎవరేని ఇతర వ్యక్తి మరియు ఆన్‌లైన్‌లో సమాచారాన్ని స్వీకరించి మరియు దత్తాంశమూల ప్రవేశ సౌలభ్యము లేదా వాణిజ్యము, పరిశ్రమ లేదా ఏదేని ఇతర వ్యాపారము లేదా వృత్తికాని ఏదేని ఇతర ప్రయోజనాల నిమిత్తము తిరిగి పొందే సేవలు.

<u>విశదీకరణ</u> : ఈ ఖండము యొక్క ప్రయోజనము నిమిత్తము "ప్రభుత్వ ప్రాధికార సంస్థ" అనగా ఈ క్రింద పేర్కొనబడిన ప్రాధికార సంస్థ లేదా బోర్డు లేదా ఏదేని ఇతర నికాయము–

(i) పార్లమెంటు లేదా రాజ్య శాసనమండలిచే చేయబడిన చట్టము ద్వారా ఏర్పాటు చేయబడిన; లేదా

(ii) ఏదేని ప్రభుత్వముచే స్థాపన చేయబడిన.

–అని అర్థము. సంవిధానము యొక్క [1][243జి అనుచ్ఛేదము క్రింద పంచాయతీ లేదా] 243డబ్ల్యు అనుచ్ఛేదము క్రింద ఒక పురపాలికకు అప్పగించబడిన ఏదేని కృత్యమును నెరవేర్చు నిమిత్తము ఈక్విటీ లేదా నియంత్రణ రూపంలో తొంభైశాతము లేదా అంతకంటే ఎక్కువ పాల్గొనే సంస్థ అని అర్థము;

(17) "ఆన్‌లైను సమాచారము మరియు దత్తాంశమూల ప్రవేశ సౌలభ్యము లేదా సమాచారాన్ని తిరిగి పొందే సేవలు" అనగా అంతర్జాలంపై సాంకేతిక సమాచారము ద్వారా మధ్యస్థము వహించి బట్వాడా చేయబడు లేదా ఎలక్ట్రానిక్ నెట్‌వర్క్ ద్వారా అతి తక్కువ మానవ జోక్యముతో కూడినట్టి ప్రధానంగా స్వంతంగా సరఫరా చేయబడుటను కలిగివుండి, సాంకేతిక సమాచారము లేకుండా అసాధ్యమయ్యేటటువంటియు, ఈ క్రింది ఎలక్ట్రానిక్ సేవలు చేరియుండును.

(i) అంతర్జాలముపై ప్రకటన చేయుట;

---

1. 2018లోని 32వ చట్టము పరిచ్ఛేదము 2 ద్వారా చొప్పించబడినది. (1-2-2019 నుండి అమలులోనికి వచ్చును).

(ii) ఆకస్మిక/అస్పష్ట సేవలు సమకూర్చుట;

(iii) తంతి సమాచార నెట్‌వర్కులు లేదా అంతర్జాలము ద్వారా ఇ-పుస్తకములు, చలన చిత్రము, సంగీతం, మృదుసామాగ్రి (సాఫ్ట్‌వేర్) మరియు ఇతర కనిపించని వాటిని నిబంధించుట;

(iv) కంప్యూటర్ నెట్‌వర్కు ద్వారా ఎలక్ట్రానిక్ ప్రరూపములో ఎవరేని వ్యక్తి తిరిగి పొందగల లేదా ఇతర విధమైన దత్తాంశము లేదా సమాచారమును సమకూర్చుట;

(v) డిజిటల్ విషయము యొక్క ఆన్‌లైన్ సరఫరాలు (చలన చిత్రములు, దూరదర్శన్ ప్రదర్శనలు, సంగీతము మరియు అటువంటి);

(vi) డిజిటల్ దత్తాంశ నిల్వ; మరియు

(vii) ఆన్‌లైన్ ఆటలు;

(18) ఈ చట్టము క్రింద పన్ను విధించబడదగు వ్యక్తికి సంబంధించి "ఉత్పాదిత పన్ను" అనగా, ఆయనచే లేదా అతని ఏజెంటుచే చేయబడిన వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరాపై విధించబడదగు ఏకీకృత పన్ను అని అర్థము. అయితే విపర్యయ ఛార్జీ ప్రాతిపదికపై అతనిచే విధించబడదగు పన్ను చేరియుండదు;

(19) "ప్రత్యేక ఆర్థిక మండలి" ప్రత్యేక ఆర్థిక మండళ్ల చట్టము, 2005 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (జెడ్ఎ)లో దానికి ఒసగబడిన అర్థమునే కలిగి ఉండవలెను; 2005లో 28వది.

(20) "ప్రత్యేక ఆర్థిక మండలి అభివృద్ధిదారు" ప్రత్యేక ఆర్థిక మండళ్ల చట్టము, 2005 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (జి)లో దానికి ఒసగబడిన అర్థమునే కలిగి ఉండవలెను. 2005లో 28వది. మరియు ఖండము (డి)లో నిర్వచించబడిన ప్రాధికారి మరియు సదరు చట్టము యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (ఎఫ్)లో నిర్వచించబడిన సహ-అభివృద్ధిదారు చేరియుండును;

(21) "సరఫరా" కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము యొక్క 7వ పరిచ్ఛేదములో దానికి ఒసగబడిన అర్థమునే కలిగివుండును;

(22) "పన్ను విధించబడదగు రాజ్యక్షేత్రము" అనగా ఈ చట్టము యొక్క నిబంధనలు వర్తించు సంఘ రాజ్యక్షేత్రము అని అర్థము;

(23) "శూన్య రేటు చొప్పున సరఫరా" అను పదబంధము 16వ పరిచ్ఛేదములో దానికి ఒసగబడిన అర్థమునే కలిగియుండును;

(24) ఈ చట్టము క్రింద ఉపయోగించబడి, అందు నిర్వచించబడని పదములు మరియు పదబంధములు కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, సంఘ రాజ్యక్షేత్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము మరియు వస్తువులు మరియు సేవల పన్ను (రాజ్యములకు నష్ట పరిహార చెల్లింపు) చట్టము, ఆయా చట్టములలో వాటికి ఒసగబడిన అర్థములనే కలిగివుండును;

(25) జమ్మూ మరియు కాశ్మీరు రాజ్యములో* అమలులో లేని శాసనమునకు ఈ చట్టములోని ఏదేని నిర్దేశము, ఆ రాజ్యములో అమలులో ఉన్న తత్సమానమైన శాసనము యొక్క నిర్దేశముగా ఆ రాజ్యమునకు సంబంధించి అన్వయించుకొనవలెను.

## అధ్యాయము - II

## పరిపాలన

అధికారుల నియామకము.

3. బోర్డు, ఈ చట్టము క్రింది తన అధికారములను వినియోగించు నిమిత్తము, తాను సబబని భావించునంతమంది కేంద్ర పన్ను అధికారులను నియమించుకొనవచ్చును.

రాజ్యపన్ను లేదా సంఘ రాజ్యక్షేత్ర పన్ను అధికారులకు కొన్ని సందర్భములలో సముచిత అధికారిగా ప్రాధికారమిచ్చుట.

4. ఈ చట్టము యొక్క నిబంధనలకు భంగము వాటిల్లకుండా, రాజ్య వస్తువులు మరియు సేవల పన్ను చట్టము లేదా సంఘరాజ్యక్షేత్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము క్రింద నియమించబడినట్టి అధికారులను కౌన్సిలు యొక్క సిఫారసులపై అధిసూచన ద్వారా ప్రభుత్వము నిర్దిష్టపరచునట్టి మినహాయింపులు మరియు షరతులకు అధ్యధీనమై ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము సముచిత అధికారులుగా నిర్దేశించవచ్చును.

## అధ్యాయము - III

## పన్ను విధింపు మరియు వసూలు

విధింపు మరియు వసూలు.

5. (1) మానవ వినియోగ మద్య పానీయాల సరఫరా మినహా, ఉప-పరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలకు అధ్యధీనమై వస్తువులు లేదా సేవలు లేదా రెండింటిపై అంతర్ రాజ్య సరఫరాలన్నింటిపై కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము యొక్క 15వ పరిచ్ఛేదము క్రింద నిర్ధారించబడిన విలువపై, మరియు కౌన్సిలు యొక్క సిఫారసులపై ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి నలభై శాతమునకు మించనట్టి రేట్ల చొప్పున ఏకీకృత వస్తువులు మరియు సేవల పన్ను అని పిలువబడే పన్నును విధించి మరియు విహితపరచబడునట్టి రీతిలో పన్ను చెల్లించు వ్యక్తిచే చెల్లించబడి మరియు వసూలు చేయబడవలెను:

అయితే, భారతదేశము లోనికి దిగుమతి చేసుకొనబడు వస్తువులపై ఏకీకృత పన్నును, కస్టమ్స్ టారిఫ్ చట్టము, 1975 యొక్క 3వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి, సదరు చట్టము

1975లోని 51వది.

క్రింద నిర్ధారించబడిన విలువపై, కస్టమ్స్ చట్టము, 1962 యొక్క 12వ పరిచ్ఛేదము క్రింద

1962లోని 52వది.

సదరు వస్తువులపై కస్టమ్స్ సుంకములు విధించబడు సమయములో విధించి మరియు వసూలు చేయబడవలెను.

(2) కౌన్సిలు యొక్క సిఫారసులపై ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి తేదీ నుండి ముడి పెట్రోలియం, హైస్పీడు డీజిలు, మోటారుస్పిరిటు (సాధారణంగా పిలువబడే పెట్రోలు), సహజవాయువు మరియు విమానయాన పరివర్తక ఇంధనము సరఫరాపై ఏకీకృత పన్ను విధించబడవలెను.

---

* అధిసూచన నెం. ఎస్.ఓ. 3912(ఈ), తేదీ అక్టోబరు 30, 2019 ద్వారా, ఈ చట్టము జమ్మూ మరియు కాశ్మీరు సంఘరాజ్య క్షేత్రమునకు మరియు లద్దాఖ్ సంఘరాజ్య క్షేత్రమునకు వర్తించును.

(3) కౌన్సిలు యొక్క సిఫారసులపై, విపర్యయ చార్జీ ప్రాతిపదికపై స్వీకర్తచే స్వీకరించబడు వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరా యొక్క వర్గములను ప్రభుత్వము అధిసూచన ద్వారా నిర్దిష్టపరచవచ్చును మరియు అట్టి వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరాకు సంబంధించి పన్ను చెల్లించదగు వ్యక్తికి వలెనే అట్టి స్వీకర్తకు ఈ చట్టపు నిబంధనలన్నియు వర్తించవలెను.

(4) కౌన్సిల్ యొక్క సిఫారసులపై విపర్యయ చార్జీ ప్రాతిపదికపై రిజిస్ట్రీకృతము కాని సరఫరాదారు నుండి స్వీకరించిన నిర్దిష్టపరచబడిన వర్గముల వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరాకు సంబంధించి అట్టి వస్తువుల లేదా సేవల లేదా రెండింటి సరఫరా యొక్క స్వీకర్తగా పన్ను చెల్లించవలెనని రిజిస్ట్రీకృత వ్యక్తుల తరగతిని ప్రభుత్వము అధిసూచన ద్వారా నిర్దిష్టపరచవలెను మరియు అట్టి వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరాకు సంబంధించి అతను పన్ను చెల్లించుటకు బాధ్యుడైన వ్యక్తికి వలెనే అట్టి స్వీకర్తకు ఈ చట్టపు నిబంధనలన్నియు వర్తించవలెను.

(5) కౌన్సిల్ యొక్క సిఫారసులపై ఎలక్ట్రానిక్ వాణిజ్య నిర్వాహకునిచే అంతర్‌రాజ్య సరఫరాలపై పన్నును, అట్టి సేవలు దాని ద్వారా సరఫరా చేయబడినపుడు సేవల వర్గములను ప్రభుత్వము అధిసూచన ద్వారా నిర్దిష్టపరచవచ్చును. అట్టి సేవల సరఫరాకు సంబంధించి పన్ను చెల్లించదగు బాధ్యత కలిగివుండునట్టి సరఫరాదారు ఎలక్ట్రానిక్ వాణిజ్య నిర్వాహకుడు అయినట్లుగా ఈ చట్టపు నిబంధనలన్నియు అతనికి వర్తించవలెను.

అయితే, ఎలక్ట్రానిక్ వాణిజ్య నిర్వాహకుడు, పన్ను చెల్లించబడదగు రాజ్య క్షేత్రములో స్వయంగా హాజరు కాలేనపుడు, పన్ను చెల్లించబడదగు సంఘ రాజ్యక్షేత్రములో అట్టి ఎలక్ట్రానిక్ వాణిజ్య నిర్వాహకుని ప్రాతినిధ్యము వహించు ఎవరేని వ్యక్తి ఏదేని అవసరం కొరకు పన్ను చెల్లించుటకు బాధ్యుడైయుండవలెను:

అంతేకాక ఇంకనూ, పన్ను చెల్లించబడదగు సంఘ రాజ్యక్షేత్రములో ఎలక్ట్రానిక్ వాణిజ్య నిర్వాహకుడు స్వయముగా హాజరుకాలేకపోయినపుడు మరియు సదరు రాజ్య క్షేత్రములో ప్రతినిధిని కలిగి ఉండనపుడు, పన్ను చెల్లించు నిమిత్తము అట్టి ఎలక్ట్రానిక్ వాణిజ్య నిర్వాహకుడు పన్ను చెల్లించదగు రాజ్యక్షేత్రములో ఒక వ్యక్తిని నియమించవచ్చును. మరియు అట్టి వ్యక్తి పన్ను చెల్లించుటకు బాధ్యుడైయుండవలెను.

పన్ను నుండి మినహాయింపు మంజూరు చేయు అధికారము.

6. (1) కౌన్సిలు యొక్క సిఫారసులపై, ప్రభుత్వము ప్రజాహితము దృష్ట్యా, అట్లు చేయుట అవసరమని సంతృప్తిచెందినపుడు, అధిసూచన ద్వారా సంపూర్ణంగా లేదా అందు నిర్దిష్టపరచబడునట్టి షరతులకు అధ్యధీనమై వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి యొక్క ఏదేని నిర్దిష్టపరచబడిన వివరణతో, సదరు అధిసూచనలో నిర్దిష్టపరచబడునట్టి తేదీ నుండి వాటిపై విధించబడదగు పన్ను అంతటిని లేదా అందలి ఏదేని భాగమును సాధారణముగా మినహాయించవచ్చును.

---

1. 2018లోని 32వ చట్టము ద్వారా, పరిచ్ఛేదము 3కు బదులుగా ఉంచబడినది (1-2-2019 నుండి అమలులోనికి వచ్చును.)

(2) కౌన్సిలు యొక్క సిఫారసులపై, ప్రభుత్వము ప్రజాహితము దృష్ట్యా అట్లు చేయుట అవసరమని సంతృప్తి చెందినపుడు ప్రతి సందర్భములోను, ప్రత్యేక ఉత్తరువు ద్వారా, అందు చెప్పబడునట్టి అసామాన్యమైన స్వభావం గల పరిస్థితులలో ఏవేని వస్తువులు లేదా సేవలు లేదా రెండింటిపై విధించబడదగు పన్ను చెల్లింపు నుండి వాటిని మినహాయించవచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీ చేయబడిన ఏదేని అధిసూచన లేదా ఉప-పరిచ్ఛేదము (2) క్రింద జారీ చేయబడిన ఉత్తరువు యొక్క పరిధిని లేదా వర్తింపును స్పష్టీకరించు నిమిత్తము, ప్రభుత్వము అట్లు చేయుట అవసరమని లేదా ఉపయుక్తమని తలచినచో అట్టి అధిసూచనలో లేదా సందర్భానుసారము ఉత్తరువులో ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన లేదా ఉప-పరిచ్ఛేదము (2) క్రింద జారీ చేయబడిన ఉత్తరువు జారీచేసినప్పటి నుండి ఒక సంవత్సరము లోపల ఎప్పుడైనను ఒక విశదీకరణను అధిసూచన ద్వారా చొప్పించవచ్చును. మరియు అట్టి ప్రతి విశదీకరణ అట్టి మొదటి అధిసూచన లేదా సందర్భానుసారము ఉత్తరువు యొక్క భాగముగానే ఎల్లప్పుడు ప్రభావమును కలిగి ఉండవలెను.

<u>విశదీకరణ</u> : ఈ పరిచ్ఛేదము నిమిత్తము ఏవేని వస్తువులు లేదా సేవలు లేదా రెంటింటి విషయంలో విధింపబడదగు పన్ను అంతటిని లేదా భేదమును సంపూర్ణంగా మినహాయించినపుడు వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరా విషయములో అట్టి వస్తువులు లేదా సేవలు లేదా రెండింటినీ సరఫరా చేసే రిజిస్ట్రీకృత వ్యక్తి ప్రభావిత రేటుకు మించి పన్ను వసూలు చేయరాదు.

## అధ్యాయము - IV

## సరఫరా స్వభావము యొక్క నిర్ధారణ

అంతర్ రాజ్య సరఫరా.

7. (1) 10వ పరిచ్ఛేదపు నిబంధనలకు అధ్యధీనమై, వస్తువుల సరఫరాను, సరఫరాదారు ప్రదేశము మరియు సరఫరా చేయు స్థలము నుండి సరఫరా చేసినచో ఈ క్రింది వాటిని ఆ వస్తువుల సరఫరా అంతర్ రాజ్య వర్తకము లేదా వాణిజ్య క్రమములో చేయబడునట్లుగానే పరిగణించబడవలెను,-

(ఎ) రెండు వేరు వేరు రాజ్యములు;

(బి) రెండు వేరు వేరు సంఘ రాజ్య క్షేత్రములు; లేదా

(సి) ఒక రాజ్యము మరియు ఒక సంఘ రాజ్య క్షేత్రము,

(2) భారత దేశపు రాజ్య క్షేత్రములోనికి దిగుమతి చేసుకున్న వస్తువుల యొక్క సరఫరా, అవి భారతదేశ కస్టమ్స్ సరిహద్దులను దాటునంతవరకు అంతర్ రాజ్య వర్తకము లేదా వాణిజ్య క్రమములో వస్తువుల సరఫరాగా పరిగణించబడవలెను.

(3) 12వ పరిచ్ఛేదపు నిబంధనలకు అధ్యధీనమై, సేవల సరఫరాను, సరఫరాదారు ప్రదేశము మరియు సరఫరాచేయు స్థలము నుండి సరఫరా చేసినచో ఈ క్రింది వాటిని ఆ సేవల సరఫరా అంతర్‌రాజ్య వర్తకము లేదా వాణిజ్య క్రమములో చేయబడునట్లుగానే పరిగణించబడవలెను.

(ఎ) రెండు వేరు వేరు రాజ్యములు;

(బి) రెండు వేరు వేరు సంఘ రాజ్య క్షేత్రములు; లేదా

(సి) ఒక రాజ్యము మరియు ఒక సంఘ రాజ్య క్షేత్రము,

(4) భారతదేశపు రాజ్య క్షేత్రములోనికి దిగుమతి సేవల యొక్క సరఫరా అంతర్ రాజ్య వర్తకము లేదా వాణిజ్యము విషయములో దిగుమతి సేవల సరఫరాగా పరిగణించబడవలెను.

(5) ఈ క్రింది సందర్భములో,-

(ఎ) సరఫరాదారు భారతదేశములో ఉండి మరియు సరఫరా చేయబడు స్థలము భారతదేశము వెలుపల ఉన్నపుడు;

(బి) ప్రత్యేక ఆర్థికమండలి అభివృద్ధిదారుకు లేదా ప్రత్యేక ఆర్థికమండలి యూనిటుకు లేదా దాని ద్వారా; లేదా

(సి) రాజ్యంలోపల సరఫరా కానట్టి పన్ను విధించబడదగు రాజ్యక్షేత్రములో మరియు ఈ పరిచ్ఛేదములో మరోచోట దాని పరిధిలోనికి రానప్పుడు;

– వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరా, అంతర్ రాజ్య వర్తకము లేదా వాణిజ్య క్రమములో వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరాగా పరిగణించబడవలెను.

రాజ్యము లోపల సరఫరా.

8. (1) 10వ పరిచ్ఛేదపు నిబంధనలకు అధ్యధీనమై, వస్తువుల సరఫరా విషయంలో సరఫరాదారు ప్రదేశం మరియు వస్తువుల సరఫరా స్థలము అదే రాజ్యములో లేదా అదే సంఘ రాజ్య క్షేత్రములో ఉన్నప్పుడు, రాజ్యం లోపల సరఫరాగా పరిగణించబడవలెను:

అయితే, ఈ క్రింది వస్తువుల సరఫరాను రాజ్యం లోపల సరఫరాగా పరిగణించబడరాదు, అవేవనగా -

(i) ప్రత్యేక ఆర్థిక మండలి అభివృద్ధిదారుకు లేదా ప్రత్యేక ఆర్థిక మండలి యూనిటుకు లేదా దాని ద్వారా వస్తువుల సరఫరా;

(ii) భారతదేశ కస్టమ్స్ సరిహద్దులను దాటునంతవరకు భారత రాజ్యక్షేత్రములోనికి దిగుమతి చేసుకున్న వస్తువులు; లేదా

(iii) 15వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన పర్యాటకునికి సరఫరాలు చేయబడినపుడు.

(2) 12వ పరిచ్ఛేదపు నిబంధనలకు అధ్యధీనమై, సేవల సరఫరా విషయంలో సరఫరాదారు ప్రదేశము మరియు సేవల సరఫరా స్థలము అదే రాజ్యములో లేదా అదే సంఘ రాజ్య క్షేత్రములో ఉన్నపుడు, రాజ్యము లోపల సరఫరాగా పరిగణించబడవలెను:

అయితే, సేవల సరఫరాలో ప్రత్యేక ఆర్థిక మండలి అభివృద్ధిదారుకు లేదా ప్రత్యేక ఆర్థిక మండలి యూనిటుకు లేదా సేవల సరఫరాలో రాజ్యంలోపలి సేవల సరఫరా చేరియుండదు.

**విశదీకరణ 1 :-** ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము, ఒక వ్యక్తి,-

(i) భారతదేశములో ఒక సంస్థను కలిగి ఉండి మరియు భారతదేశము వెలుపల ఏదేని ఇతర సంస్థను కలిగి ఉన్నప్పుడు;

(ii) ఒక రాజ్యము లేదా సంఘ రాజ్య క్షేత్రములో ఒక సంస్థను మరియు ఆ రాజ్యము లేదా ఆ సంఘ రాజ్య క్షేత్రము వెలుపల ఏదేని ఇతర సంస్థను కలిగి ఉన్నప్పుడు; లేదా

(iii) ఒక రాజ్యములో లేదా సంఘ రాజ్య క్షేత్రములో ఒక సంస్థను కలిగి ఉండి మరియు ఆ రాజ్యము లేదా ఆ సంఘ రాజ్య క్షేత్రము లోపల[1] రిజిస్ట్రీకృతమైన ఏదేని ఇతర సంస్థను కలిగి ఉన్నప్పుడు;

- అట్టి సంస్థలను వేరు వేరు వ్యక్తుల యొక్క సంస్థలుగా పరగణించబడవలెను.

**విశదీకరణ 2 :-** ఒక వ్యక్తి ఏదేని రాజ్య క్షేత్రములో బ్రాంచి లేదా ఏజెన్సీ లేదా ప్రాతినిధ్య పూర్వకమైన కార్యాలయము ద్వారా వ్యాపారమును చేయుచున్నప్పుడు, ఆ రాజ్య క్షేత్రములో ఒక సంస్థను కలిగి ఉన్నట్లుగా పరిగణించబడవలెను.

జల ప్రాంగణములలో సరఫరాలు.

9. ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికినీ-

(ఎ) సరఫరాదారుని ప్రదేశము జలప్రాంగణములలో ఉన్నప్పుడు అట్టి సరఫరాదారుని ప్రదేశము; లేదా

(బి) సరఫరా స్థలము జలప్రాంగణములలో ఉన్నప్పుడు ఆ సరఫరా స్థలము,

ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము, సముచితమైన మూలస్థాన రేఖ ఉన్న అతి సమీప స్థానమును తీర ప్రాంత రాజ్యము లేదా సంఘ రాజ్యక్షేత్రముగా పరిగణించబడవలెను.

## అధ్యాయము - V

## వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరా స్థలము

భారతదేశము లోనికి దిగుమతి చేసుకొన్న లేదా భారతదేశము నుండి ఎగుమతి చేసిన వస్తువుల సరఫరా కాక ఇతరమైనట్టి వస్తువుల సరఫరా యొక్క స్థలము.

10. (1) భారతదేశము లోనికి దిగుమతి చేసుకొన్న లేదా భారతదేశము నుండి ఎగుమతి చేసిన వస్తువుల సరఫరాకాక, ఇతరమైనట్టి వస్తువుల సరఫరా స్థలము, ఈ క్రింది విధముగా ఉండవలెను,-

(ఎ) సరఫరాదారు లేదా స్వీకర్త ద్వారా లేదా ఎవరేని ఇతర వ్యక్తి ద్వారా జరిగే వస్తువుల సరఫరాలో వస్తువుల తరలింపు ఇమిడి ఉన్నప్పుడు, స్వీకర్తకు బట్వాడా నిమిత్తము వస్తువుల తరలింపు పూర్తి అయిన సమయమున అట్టి వస్తువుల సరఫరా స్థలమును ఆ వస్తువులున్న ప్రదేశముగా పరిగణించబడవలెను;

---

1. 2018లోని 32వ చట్టము 4వ పరిచ్ఛేదము ద్వారా "వ్యాపారము ఊర్ధ్వస్థానంలో ఉండు" అను పదములు లుప్తము చేయబడినవి (1-2-2019 నుండి అమలులోనికి వచ్చును).

(బి) వస్తువుల తరలింపుకు ముందు లేదా తరలింపు సమయంలో వస్తువులు యొక్క హక్కుమూలపు దస్తావేజుల బదిలీ ద్వారా గాని లేదా ఇతర విధముగా గాని, సరఫరాదారునిచే వస్తువులను స్వీకర్తకు లేదా ఇతర విధముగా మూడవ వ్యక్తి ఆదేశముపై ఎవరేని ఇతర వ్యక్తి ఏజెంటుగా గాని లేదా ఇతరవిధముగా, వస్తువుల బట్వాడా చేయబడినపుడు సదరు మూడవ వ్యక్తి ఆ వస్తువులను స్వీకరించినట్లుగా మరియు అట్టి వస్తువుల సరఫరా స్థలమును అట్టి వ్యక్తి యొక్క ప్రధాన వ్యాపార స్థలముగా భావించబడవలెను.

(సి) సరఫరాదారునిచే లేదా వస్తువుల స్వీకర్తచే సరఫరాలో వస్తువుల తరలింపు ఇమిడి ఉండనపుడు, స్వీకర్తకు బట్వాడా చేసిన సమయంలో అట్టి వస్తువుల ప్రదేశమును సరఫరా స్థలముగా పరిగణించబడవలెను.

(డి) వస్తువులను ఒకచోట చేర్చినపుడు లేదా ప్రతిస్థాపన చేసినపుడు అట్టి చేర్చబడిన లేదా ప్రతిస్థాపన చేయబడిన స్థలమును, సరఫరా స్థలముగా పరిగణించబడవలెను.

(ఇ) జలయానము, విమానము, రైలుబండి లేదా మోటారు వాహనముతో పాటు వాహనములోకి వస్తువులు ఎక్కించి వాటిని సరఫరా చేసినపుడు, అట్టి వస్తువులు వాహనములోనికి ఎక్కించిన స్థలమును, సరఫరా ప్రదేశముగా పరిగణించవలెను.

(2) వస్తువుల సరఫరా స్థలమును నిర్ధారించబడలేనపుడు, విహితపరచబడునట్టి రీతిలో, సరఫరా స్థలమును నిర్ధారించబడవలెను.

భారతదేశములోనికి దిగుమతి చేసుకొన్న లేదా భారతదేశము నుండి ఎగుమతి చేసిన వస్తువుల సరఫరా స్థలము.

11. వస్తువుల సరఫరా స్థలమును, ఈ క్రింది సందర్భములలో,-

(ఏ) భారతదేశములోనికి దిగుమతి చేసుకొన్నపుడు దిగుమతిదారు ఉన్న ప్రదేశమును, సరఫరా స్థలముగాను;

(బి) భారతదేశము నుండి ఎగుమతి చేసినపుడు, భారతదేశము వెలుపలి ప్రదేశమును సరఫరా స్థలముగాను - భావించబడవలెను.

సరఫరాదారు మరియు స్వీకర్త యొక్క ప్రదేశము భారతదేశములోనే ఉన్నప్పుడు సేవల సరఫరా స్థలము.

12. (1) సేవల యొక్క సరఫరాదారుని ప్రదేశము మరియు సేవల యొక్క స్వీకర్త ప్రదేశము భారతదేశములోనే ఉన్నప్పుడు సేవల సరఫరా స్థలమును నిర్ధారించుటకు ఈ పరిచ్ఛేదము యొక్క నిబంధనలు వర్తించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదములు (3) నుండి (14) వరకు గల వాటిలో నిర్దిష్టపరచబడిన సేవలు మినహా, సేవల సరఫరా స్థలమును,-

(ఏ) రిజిస్ట్రీకృతము చేయబడిన వ్యక్తికి సరఫరా చేయబడినపుడు అట్టి యొక్క ప్రదేశము;

(బి) రిజిస్ట్రీకృతము చేయబడిన వ్యక్తి కాక ఇతరమైన వ్యక్తికి సరఫరా చేయబడినపుడు,-

(i) స్వీకర్త యొక్క చిరునామా రికార్డులో ఉన్న ప్రదేశం, మరియు

(ii) ఇతర సందర్భాలలో సేవల యొక్క సరఫరాదారుని యొక్క ప్రదేశం

- సేవల సరఫరా స్థలముగా నిర్ధారించుకొనవలెను.

(3) సేవల సరఫరా స్థలము,-

(ఎ) స్థిరాస్తికి ప్రత్యక్షముగా సంబంధించిన, దీనిలో భవన శిల్పులు, అంతర అలంకరణ చేయువారు, సర్వేయర్లు, ఇంజనీర్లు మరియు ఇతర సంబంధిత నిపుణులు సమకూర్చిన సేవలు లేదా ఎస్టేటుల ఏజెంట్లు, స్థిరాస్తిని ఉపయోగించుకొనుటకు హక్కుల మంజూరు రూపంలో లేదా దానిని నెరవేర్చు నిమిత్తము లేదా నిర్మాణపు పని సమన్వయము కొరకు సమకూర్చిన ఏదేని సేవ చేరియుండును; లేదా

(బి) ఏ పేరుతో పిలువబడినప్పటికి హోటళ్లు, సత్రము, అతిథిగృహము, బసచేయుటకు అనువైన స్థలము, క్లబ్బు లేదా మకాముచేయు స్థలము మరియు పడవ గృహము లేదా ఏదేని ఇతర జలయానము ద్వారా నివాస వసతిని సమకూర్చుట; లేదా

(సి) ఏదేని వివాహ లేదా స్వాగత సమారోహము లేదా అందుకు సంబంధించిన వాటిని అధికారిక, సామాజిక, సాంస్కృతిక, మత సంబంధమైన లేదా వ్యాపార ఉత్సవము నిర్వహించేందుకు ఏదేని స్థిరాస్తిలో వసతిని సమకూర్చుట ద్వారా అట్టి ఆస్తిలో అట్టి ఉత్సవమునకు సంబంధించిన సేవలు చేరియుండును; లేదా

(డి) ఖండములు (ఎ), (బి) మరియు (సి)లలో నిర్దేశించిన సేవలకు అనుబంధమైన ఏవేని సేవలు,

అట్టి స్థిరాస్తి లేదా పడవ లేదా సందర్భానుసారముగా జలయానము ఏ ప్రదేశములో ఉన్నదో లేదా ఉండుటకు ఉద్దేశింపబడినదో ఆ ప్రదేశమై ఉండవలెను.

అయితే, ఆ స్థిరాస్తి ప్రదేశం లేదా పడవ లేదా జలయానము భారతదేశం వెలుపల ఉన్నట్లయితే లేదా ఉండుటకు ఉద్దేశింపబడినపుడు, స్వీకర్త యొక్క ప్రదేశము ఆ సరఫరా స్థలముగా పరిగణించవలెను.

**విశదీకరణ :** స్థిరాస్తి లేదా పడవ లేదా జలయానం ఒక రాజ్యము లేదా సంఘ రాజ్యక్షేత్రము కంటే ఎక్కువ రాజ్యములు లేదా సంఘరాజ్య క్షేత్రములలో ఉన్నపుడు ఈ విషయములో కుదుర్చుకొనిన కాంట్రాక్టు లేదా కరారు యొక్క నిబంధనల ద్వారా విడివిడిగా వసూలు చేసిన లేదా నిర్ధారించిన సేవల విలువకు దామాషాలో ఆయా రాజ్యము లేదా సంఘరాజ్య క్షేత్రము ప్రతిదానికి సరఫరా చేయబడిన అట్టి సేవలుగా పరిగణించవలెను లేదా అట్టి కాంట్రాక్టు లేదా కరారు ఏదీ లేనపుడు విహితపరచబడునట్టి ఇతర ప్రాతిపదికపై నిర్ధారించవలెను.

(4) ఫలహారశాల మరియు భోజన సదుపాయములు, వ్యక్తిగత మాలీసు, శారీరక దారుఢ్యము, సౌందర్య పరిరక్షణ సౌందర్య సాధక మరియు విరూప సవరణ శస్త్రచికిత్సతో కూడిన ఆరోగ్య సేవలు వాస్తవికంగా నిర్వర్తించు సరఫరా చేయు స్థలముగా పరిగణించవలెను.

(5) ఈ క్రింది వాటికి సంబంధించిన శిక్షణ మరియు నిర్వహణ మదింపుకు సంబంధించి సేవల సరఫరా స్థలాన్నే సేవలు వాస్తవంగా నిర్వహించే ప్రదేశముగా పరిగణించవలసి ఉంటుంది, అవేవంటే,-

(ఎ) రిజిస్ట్రీకృత వ్యక్తి, అట్టి వ్యక్తి యొక్క ప్రదేశము;

(బి) రిజిస్ట్రీకృత వ్యక్తి కానట్టి ఇతర వ్యక్తి విషయంలో, అట్టి సేవలు వాస్తవంగా నిర్వహించే ప్రదేశము;

(6) సాంస్కృతిక, కళాత్మక, క్రీడలు, శాస్త్రీయ, విద్యా విషయిక, వినోద కార్యక్రమము, లేదా మనోరంజక పార్కు లేదా ఏదేని ఇతర స్థలము మరియు అట్టి వాటికి అనుబంధమైన సేవలు అట్టి సంఘటనలు వాస్తవముగా జరుగు లేదా పార్కు లేదా అట్టి స్థలమునకు ప్రవేశ రూపములో సమకూర్చిన సేవల సరఫరా స్థలముగా పరిగణించబడవలెను.

(7) ఈ క్రింది విధముగా సమకూర్చబడిన సేవల సరఫరా,-

(ఎ) సాంస్కృతిక, కళాత్మక, క్రీడలు, శాస్త్రీయ, విద్యావిషయిక లేదా వినోద నిర్వహణ కార్యక్రమము ద్వారా వీటిలో సదస్సు, సంత, ప్రదర్శన, ఉత్సవములు లేదా అదే మాదిరి కార్యక్రమాలకు సంబంధించిన సేవల సరఫరాలు చేరి యుండును; లేదా

(బి) ఖండము (ఎ)లో నిర్దేశించిన ఏవేని కార్యక్రమములు లేదా సేవల నిర్వహణకు అనుబంధమైన సేవలు లేదా అట్టి కార్యక్రమములకు బాధ్యత వహించుటను అప్పగించుట ద్వారా,-

(i) ఒక రిజిస్ట్రీకృత వ్యక్తికి, సేవల సరఫరాచేసే స్థలము అట్టి వ్యక్తి యొక్క ప్రదేశము;

(ii) రిజిస్ట్రీకృత వ్యక్తి కానట్టి ఇతర వ్యక్తికి, అట్టి సంఘటన వాస్తవముగా జరిగినచోటు మరియు అట్టి సంఘటన భారతదేశము వెలుపల జరిగినపుడు, స్వీకర్త యొక్క ప్రదేశమును సరఫరా స్థలముగా పరిగణించవలెను.

<u>విశదీకరణ</u>: ఒకటి కంటే ఎక్కువ రాజ్యములలో లేదా సంఘరాజ్య క్షేత్రములలో కార్యక్రమము జరిగినపుడు అట్టి కార్యక్రమమునకు సంబంధించి సేవల సరఫరాకు ఏకమొత్తమును విధించినపుడు ఈ విషయములో కుదుర్చుకొనిన కాంట్రాక్టు లేదా కరారు యొక్క నిబంధనల ద్వారా విడివిడిగా వసూలుచేసిన లేదా నిర్ధారించిన సేవల విలువకు దామాషాలో ఆయారాజ్యములు లేదా సంఘరాజ్య క్షేత్రములు ప్రతిదానికి సరఫరా చేయబడిన అట్టి సేవల స్థలముగా పరిగణించబడవలెను లేదా అట్టి కాంట్రాక్టు లేదా కరారు ఏదీ లేనపుడు విహితపరచబడునట్టి ఇతర ప్రాతిపదికపై నిర్ధారించవలెను.

(8) మెయిలు లేదా కొరియరుతో సహా వస్తువుల రవాణా ద్వారా సేవల సరఫరా జరిగిన స్థలము,-

(ఎ) రిజిస్ట్రీకృత వ్యక్తికి, అట్టి వ్యక్తి యొక్క ప్రదేశము;

(బి) రిజిస్ట్రీకృత వ్యక్తి కానట్టి ఇతర వ్యక్తికి, అట్టి వస్తువుల రవాణా నిమిత్తము అందజేసిన ప్రదేశము;

– సేవల సరఫరా స్థలముగా పరిగణించవలెను.

[1][అయితే, వస్తువులను భారతదేశం వెలుపల స్థలమునకు రవాణా చేయునపుడు, సరఫరా స్థలము అట్టి వస్తువులు చేరవలసిన స్థలముగా ఉండవలెను.]

(9) ప్రయాణీకుల రవాణా సేవల యొక్క సరఫరా స్థలము,-

(ఎ) రిజిస్ట్రీకృత వ్యక్తికి, అట్టి వ్యక్తి యొక్క ప్రదేశము;

(బి) రిజిస్ట్రీకృత వ్యక్తి కానట్టి ఇతర వ్యక్తికి, నిరంతర ప్రయాణము నిమిత్తము ప్రయాణీకులు (ప్రయాణమును) ఆరంభించిన స్థలము.

అయితే, భవిష్యత్ ఉపయోగము నిమిత్తము, దాని మార్గపు హక్కు ఇవ్వబడి మరియు సదరు హక్కు జారీచేయబడిన సమయానికి ప్రయాణం ఆరంభించు స్థలము తెలియనపుడు, అట్టి సేవా సరఫరా స్థలమును, ఉప-పరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలననుసరించి నిర్ధారించవలెను.

<u>**విశదీకరణ:**</u> ఈ ఉప-పరిచ్ఛేదపు ప్రయోజనము నిమిత్తము, బయలుదేరే ప్రయాణానికి మరియు తిరుగు ప్రయాణానికి ఒకేసారి మార్గపు హక్కు జారీ చేయబడినప్పటికిని, తిరుగు ప్రయాణాన్ని విడిగా జరిగే ప్రయాణంగానే పరిగణించడం జరుగుతుంది.

(10) జలయానము, విమానము, రైలుబండి లేదా మోటారు వాహనముతోపాటు వాహనములోనికి సేవల సరఫరా స్థలము ఆ ప్రయాణ వాహనము యొక్క బయలుదేరు స్థలము, మొదటి అనుసూచి యొక్క ప్రదేశముగా పరిగణించబడవలెను.

(11) ఎవరేని వ్యక్తికి, దత్తాంశ బదిలీ, ప్రసరణము, కేబులు మరియు నేరుగా గృహమునకు దూరదర్శిని సేవలతో సహా తంతి ప్రసారము ద్వారా సేవల సరఫరా స్థలమును,-

(ఎ) స్థిర తంతి ప్రసార మార్గము, లీజు కీయబడిన సర్క్యూటులు, అంతర్జాలముపై లీజుకీయబడిన సర్క్యూటు, కేబులు లేదా డిష్ యాంటెనా రూపంలో చేయబడిన సరఫరా విషయంలో సేవలను స్వీకరించుటకు తంతి ప్రసారమార్గము, లీజుకీయబడిన సర్క్యూటులు లేదా కేబులు సంధానము లేదా డిష్ యాంటెనా ప్రతిస్థాపించబడిన చోటును నిర్దేశిత సరఫరా ప్రదేశముగా పరిగణించవలెను;

---

1. 2018లోని 32వ చట్టము, పరిచ్ఛేదము 5 ద్వారా ఈ వినాయింపు చొప్పించబడినది (1-2-2019 నుండి అమలులోనికి వచ్చును.)

(బి) తదుపరి చెల్లింపు ప్రాతిపదికపై సమకూర్చబడిన తంతిప్రసారము నిమిత్తము చరవాణి సంధానము మరియు అంతర్జాల సేవల విషయములో, సేవల యొక్క సరఫరాదారుని రికార్డులో సేవల స్వీకర్త యొక్క బిల్లులో ఇవ్వబడిన చిరునామాను సరఫరా ప్రదేశముగా పరిగణించవలెను.

(సి) ఓచరు లేదా ఏదేని ఇతర విధముగా ముందు చెల్లింపు ప్రాతిపదికపై సమకూర్చబడిన తంతి ప్రసారము నిమిత్తము చరవాణి సంధానము, అంతర్జాల సేవ మరియు టెలివిజన్ సేవలు నేరుగా గృహమునకు సరఫరా చేయబడిన సందర్భములో,-

(i) అమ్మకపు ఏజెంటు లేదా తిరిగి అమ్మకందారు లేదా చందాదారు గుర్తింపు మాడ్యూల్ కార్డు గల పంపిణీదారు లేదా రీఛార్జి ఓచరు ద్వారా సరఫరా జరిగినపుడు, అమ్మకపు ఏజెంటు లేదా తిరిగి అమ్మకందారు లేదా సరఫరా సమయమున, సరఫరాదారు యొక్క రికార్డును అనుసరించి పంపిణీదారు యొక్క చిరునామాగల స్థలమును సరఫరా స్థలముగా పరిగణించవలెను; లేదా

(ii) తుది చందాదారుని యొక్క ఎవరేని వ్యక్తి ద్వారా సరఫరా జరిగినపుడు, అట్టి ముందు చెల్లింపును స్వీకరించిన లేదా అట్టి ఓచర్లు విక్రయించబడిన ప్రదేశమును సరఫరా స్థలముగా పరిగణించవలెను.

(డి) ఇతర సందర్భములలో, సేవల యొక్క సరఫరాదారుని రికార్డులను అనుసరించి స్వీకర్త యొక్క చిరునామా మరియు అట్టి చిరునామా లభ్యంగాలేనపుడు, సరఫరా స్థలమును సేవల యొక్క సరఫరాదారుని ప్రదేశముగా పరిగణించవలెను.

అయితే, సేవల యొక్క సరఫరాదారుని రికార్డులను అనుసరించి స్వీకర్త యొక్క చిరునామా లభ్యంగా లేనపుడు, సరఫరా స్థలమును సేవల యొక్క సరఫరాదారుని ప్రదేశముగా పరిగణించవలెను.

అయితే ఇంకనూ, అట్టి ముందు చెల్లింపు సేవలను వినియోగించిన లేదా అంతర్జాల బ్యాంకింగు ద్వారా రీఛార్జి చేయబడిన యెడల లేదా ఇతర ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా చెల్లింపు చేయబడినపుడు, సేవల యొక్క సరఫరాదారుని రికార్డులో గల సేవల స్వీకర్త యొక్క ప్రదేశమును అట్టి సేవల యొక్క సరఫరా స్థలముగా పరిగణించవలెను.

<u>విశదీకరణ</u>: ఒకటి కంటే ఎక్కువ రాజ్యములలో లేదా సంఘరాజ్య క్షేత్రములలో లీజుకీయబడిన సర్క్యూటును ప్రతిస్థాపించబడి మరియు అట్టి సర్క్యూటుకు సంబంధించిన సేవల సరఫరాకు ఏకమొత్తమును విధించినపుడు ఈ విషయములో కుదుర్చుకొనిన కాంట్రాక్టు లేదా కరారు యొక్క నిబంధనల ద్వారా విడివిడిగా వసూలు చేసిన లేదా నిర్ధారించిన సేవల విలువకు దామాషాలో

ఆయా రాజ్యములు లేదా సంఘరాజ్య క్షేత్రములు ప్రతిదానికి సరఫరా చేయబడిన అట్టి సేవల స్థలముగా పరిగణించబడవలెను లేదా అట్టి కాంట్రాక్టు లేదా కరారు ఏదీ లేనపుడు విహితపరచబడినట్టి ఇతర ప్రాతిపదికపై నిర్ధారించవలెను.

(12) ఎవరేని వ్యక్తికి స్టాకు బ్రోకింగు సేవలతో సహా బ్యాంకింగు మరియు ఇతర విత్తీయ సేవల సరఫరా స్థలమును సేవల యొక్క సరఫరాదారుని రికార్డులలో సేవల స్వీకర్త యొక్క సరఫరా ప్రదేశముగా పరిగణించబడవలెను.

అయితే, సేవల స్వీకర్త యొక్క ప్రదేశము సరఫరాదారుని రికార్డులలో లేనపుడు, సరఫరా స్థలము సేవల యొక్క సరఫరాదారుని ప్రదేశముగా పరిగణించబడవలెను.

(13) బీమా సేవల సరఫరా స్థలము,-

(ఎ) రిజిస్ట్రీకృత వ్యక్తికి, అట్టి వ్యక్తి యొక్క ప్రదేశమును;

(బి) రిజిస్ట్రీకృత వ్యక్తి కానట్టి ఇతర వ్యక్తికి, సేవల యొక్క సరఫరా దారుని రికార్డులలో సేవల స్వీకర్త యొక్క ప్రదేశమును సరఫరా స్థలముగా పరిగణించవలెను.

(14) కేంద్ర ప్రభుత్వము, రాజ్య ప్రభుత్వము, శాసనబద్ధ నికాయము లేదా కాంట్రాక్టు లేదా కరారులో గుర్తించబడిన రాజ్యములకు లేదా సంఘ రాజ్యక్షేత్రముల కొరకైన స్థానిక ప్రాధికార సంస్థకు ప్రకటన సేవల యొక్క సరఫరా స్థలము అట్టి ప్రతి రాజ్యము లేదా సంఘ రాజ్యక్షేత్రముగానే భావించవలెను మరియు నిర్దిష్టంగా ప్రతిరాజ్యము లేదా సంఘరాజ్య క్షేత్రమునకు అట్టి సేవల విలువను ఈ విషయములో కుదుర్చుకొనిన కాంట్రాక్టు లేదా కరారు యొక్క నిబంధనలలో నిర్ధారించబడునట్టి ప్రతి సంబంధిత రాజ్యమునకు లేదా సంఘరాజ్య క్షేత్రమునకు వ్యాప్తి చేయుటద్వారా అందించిన సేవలకు ఆపాదించదగు మొత్తము దామాషాలో ఉండవలెను. అట్టి కరారు ఏదీ లేనపుడు విహితపరచబడునట్టి ఇతర ప్రాతిపదికపై నిర్ధారించబడవలెను.

సరఫరాదారుని ప్రదేశము లేదా స్వీకర్త యొక్క ప్రదేశము భారతదేశము వెలుపల ఉన్నపుడు సేవల సరఫరా స్థలము.

13. (1) సేవల యొక్క సరఫరాదారుని ప్రదేశము లేదా సేవల స్వీకర్త యొక్క ప్రదేశము భారతదేశము వెలుపల ఉన్నప్పుడు సేవల సరఫరా స్థలమును నిర్ధారించుటకు ఈ పరిచ్ఛేదపు నిబంధనలు వర్తించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదములు (3) నుండి (13)లో నిర్దిష్టపరచబడిన సేవలు మినహా, సేవల సరఫరా స్థలము సేవల స్వీకర్త యొక్క ప్రదేశముగా పరిగణించవలెను:

అయితే, సామాన్య వ్యవహార సరళిలో సేవల స్వీకర్త యొక్క ప్రదేశం లభ్యముగా లేనపుడు, సరఫరా స్థలము సేవల యొక్క సరఫరాదారుని ప్రదేశముగా పరిగణించవలెను.

(3) ఈ క్రింది సేవల సరఫరా స్థలమును, వాస్తవంగా సేవలు నిర్వర్తించబడు ప్రదేశముగా పరిగణించబడవలెను.

(ఎ) సేవలను సమకూర్చేందుకుగాను సేవల స్వీకర్తచే సేవల యొక్క సరఫరాదారునకు లేదా సేవల యొక్క సరఫరాదారు తరఫున పనిచేయు వ్యక్తికి భౌతికంగా లభ్యం కావించవలసియుండునట్టి వస్తువులకు సంబంధించి సేవలు సరఫరా చేసినపుడు:

అయితే, ఎలక్ట్రానిక్ పద్ధతిలో మారుమూల ప్రదేశము నుండి అట్టి సేవలు సమకూర్చబడినపుడు, సేవలను సరఫరా చేయు సమయములో సరఫరా స్థలమును వస్తువులు ఉన్నట్టి ప్రదేశముగా పరిగణించబడవలెను.

[1][అంతేకాకుండా, ఈ ఖండములో ఉన్నదేదియు, మరమ్మతుల కొరకు లేదా ఏదేని ఇతర వ్యవహారము లేదా ప్రక్రియ కొరకు భారతదేశములోనికి తాత్కాలికముగా దిగుమతి చేసుకొన్నట్టి మరియు అట్టి మరమ్మతులు లేదా వ్యవహారము లేదా ప్రక్రియ కొరకు అవసరమైనది కానట్టి, భారతదేశంలో దేనికీ ఉపయోగించకుండా అట్టి మరమ్మతులు లేదా వ్యవహారము లేదా ప్రక్రియ తరువాత ఎగుమతి చేసినట్టి వస్తువులకు సంబంధించి సరఫరా చేయబడిన సేవల విషయములో వర్తించదు;]

(బి) సేవల స్వీకర్తగా లేదా స్వీకర్త తరఫున పనిచేయు వ్యక్తిగా వైయక్తిక వ్యక్తికి సరఫరా చేయబడిన సేవలకు ప్రాతినిధ్యం వహించినచో సేవల సరఫరా కొరకు ఆ సరఫరాదారుని సమక్షమున స్వీకర్త లేదా అతని తరఫున పనిచేయు వ్యక్తి స్వయముగా హాజరు కావలసి ఉండును.

(4) స్థిరాస్తికి సంబంధించి నేరుగా సరఫరా చేయబడు సేవల సరఫరా స్థలము విషయములో నిపుణులు మరియు ఎస్టేట్ ఏజెంట్ల ద్వారా సరఫరా చేయబడు సేవలతోబాటు ఏ పేరుతో పిలువబడినప్పటికినీ హోటలు, సత్రము, అతిథి గృహము, క్లబ్బు లేదా మకాము చేయు స్థలము ద్వారా వసతి సరఫరా, స్థిరాస్తి ఉపయోగపు హక్కుల మంజూరు, భవన శిల్పులు లేదా అంతర అలంకరణ చేయు వారితోపాటు నిర్మాణపనులను నిర్వహించుటకు లేదా సమన్వయం చేయుటకైన సేవలు, స్థిరాస్తి ఉండిన లేదా ఉండుటకు ఉద్దేశించిన స్థలము దాని యొక్క సరఫరా స్థలముగా పరిగణించబడవలెను.

(5) సాంస్కృతిక, కళలు, క్రీడలు, శాస్త్రీయ, విద్యావిషయిక లేదా వినోదాత్మక కార్యక్రమము లేదా వేడుక, సదస్సు, సంత, ప్రదర్శన లేదా అదేమాదిరి కార్యక్రమములకు ప్రవేశ లేదా నిర్వహణ రూపములో సరఫరా చేయబడుటకు మరియు అట్టి ప్రవేశము లేదా నిర్వహణకు అనుబంధమైన సేవల విషయములో వాస్తవముగా కార్యక్రమము జరిగిన స్థలము సేవల సరఫరా స్థలముగా పరిగణించబడవలెను.

---

1. 2018లోని 32వ చట్టము ద్వారా, పరిచ్ఛేదము 6 రెండవ వినాయింపు కొరకు బదులుగా ఉంచబడినది (1-2-2019 నుండి అమలులోనికి వచ్చును).

(6) ఉప-పరిచ్ఛేదము (3) లేదా ఉప-పరిచ్ఛేదము (4) లేదా ఉప-పరిచ్ఛేదము (5)లో నిర్దేశించబడిన ఏవేని సేవలు పన్ను విధించబడదగు రాజ్య క్షేత్రములోని ప్రదేశముతో సహా ఒకటి కంటె ఎక్కువ ప్రదేశములలో సరఫరాచేయబడినపుడు వాటి సరఫరా స్థలమును పన్ను విధించబడదగిన రాజ్య క్షేత్ర ప్రదేశముగా పరిగణించవలెను.

(7) ఉప-పరిచ్ఛేదము (3) లేదా ఉప-పరిచ్ఛేదము (4) లేదా ఉప-పరిచ్ఛేదము (5)లో నిర్దేశించబడిన సేవలు ఒకటి కంటె ఎక్కువ రాజ్యములు లేదా సంఘ రాజ్య క్షేత్రములలో సరఫరాచేయబడినపుడు, అట్టి సేవల సరఫరా స్థలమును, ఆయా రాజ్యములు మరియు సంఘ రాజ్య క్షేత్రములలో జరుగుతున్న వాటిగానే పరిగణించవలెను మరియు ప్రతి రాజ్యమునకు లేదా సంఘ రాజ్య క్షేత్రమునకు నిర్దిష్ట సేవల విలువ ఈ విషయములో కుదుర్చుకొనిన కాంట్రాక్టు లేదా కరారు యొక్క నిబంధనలలో విడిగా వసూలుచేసిన లేదా నిర్ధారించిన సేవలవిలువకు దామాషాలో జరిపిన సేవల సరఫరాను అట్టి సేవల సరఫరా స్థలముగా నిర్ధారించవలెను. లేదా అట్టి కాంట్రాక్టు లేదా కరారు ఏదియు లేనపుడు విహితపరచబడునట్టి ఇతర ప్రాతిపదికపై నిర్ధారించవలెను.

(8) ఈ క్రింది సేవల సరఫరా స్థలము, సేవల సరఫరాదారుని నిర్దేశిత స్థలముగా ఉండవలెను, అవేవనగా:-

(ఎ) ఖాతాదారులకు బ్యాంకింగు కంపెనీ లేదా విత్తీయ సంస్థ లేదా బ్యాంకింగేతర విత్తీయ కంపెనీ సేవలు సరఫరాచేసినపుడు;

(బి) మధ్యస్థ సేవలు;

(సి) ఒక మాసము కాలావధి వరకు విమానములు మరియు జలయానములు కాకుండా చిన్న పడవలతో సహా అద్దెతో కూడిన రవాణా సేవలు కలిగి ఉండును. మరియు ఇతర జలయానములు చేరియుండవు.

**విశదీకరణ:** ఈ ఉప-పరిచ్ఛేదము యొక్క ప్రయోజనము నిమిత్తము, పదబంధము అనగా,-

(ఎ) "ఖాతా" అనగా జమచేసే వ్యక్తికి వడ్డీ లభించే ఖాతా అని అర్థము, ఇందులో నివాసేతర బాహ్యఖాతా మరియు నివాసేతర సామాన్యఖాతా చేరియుండును;

1934లోని 2వది. (బి) "బ్యాంకింగు కంపెనీ" అను పదమునకు భారతీయ రిజర్వు బ్యాంకు చట్టము, 1934 యొక్క 45ఏ పరిచ్ఛేదపు ఖండము (ఎ) క్రింద దానికి ఒసగబడిన అర్థమునే కలిగి ఉండవలెను;

1934లోని 2వది. (సి) "విత్తీయ సంస్థ" అను పదమునకు భారతీయ రిజర్వు బ్యాంకు చట్టము, 1934 యొక్క 45-ఐ పరిచ్ఛేదపు ఖండము (సి)లో దానికి ఒసగబడిన అర్థమునే కలిగి ఉండవలెను.

(డి) "బ్యాంకింగేతర విత్తీయ కంపెనీ" అనగా,-

(i) ఒక కంపెనీ అయినట్టి విత్తీయ సంస్థ;

(ii) ఒక కంపెనీ అయినట్టి బ్యాంకింగేతర సంస్థ మరియు ఏదేని పథకము క్రింద లేదా ఏర్పాటు లేదా ఏదేని ఇతర విధముగా డిపాజిట్లను స్వీకరించే లేదా ఏదేని రీతిలో అప్పు ఇచ్చునట్టి ముఖ్య వ్యవహారము కలిగి ఉండే సంస్థ అని అర్థము; లేదా

(iii) భారతీయ రిజర్వు బ్యాంకు లేదా కేంద్ర ప్రభుత్వ పూర్వఆమోదముతో మరియు అధికారిక రాజ పత్రములో అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టి ఇతర బ్యాంకింగేతర సంస్థ లేదా అట్టి తరగతికి చెందిన సంస్థలు.

(9) మెయిలు లేదా కొరియరు ద్వారా కాక వస్తువుల రవాణా యొక్క సేవల సరఫరా స్థలము అట్టి వస్తువులు గమ్యము చేరు స్థలముగా పరిగణించబడవలెను.

(10) ప్రయాణీకుల రవాణా సేవల విషయములో సరఫరా స్థలము నిరంతర ప్రయాణము నిమిత్తము ప్రయాణీకుల వాహనము (ప్రయాణము)ను ఆరంభించిన స్థలముగా పరగణించబడవలెను.

(11) వాహనములో ఉన్న సమయంలో పూర్తిగా లేదా తగినంతగా వినియోగించదలచిన సేవలతో సహా ప్రయాణీకుల రవాణా నిర్వహించు సమయంలో వాహనములో ప్రవేశించడానికి సమకూర్చబడిన సేవల సరఫరా స్థలమును ఆ ప్రయాణము నిమిత్తము వాహనము బయలుదేరుటకు మొదట అనుసూచించబడిన స్థలముగా పరిగణించబడవలెను

(12) ఆన్‌లైను సమాచారము మరియు దత్తాంశముల ప్రవేశ సౌలభ్యము లేదా తిరిగిపొందే సేవల యొక్క సరఫరా స్థలమును స్వీకర్త యొక్క సేవల ప్రదేశముగా పరిగణించబడవలెను.

**విశదీకరణ:** ఈ ఉప-పరిచ్ఛేదపు ప్రయోజనము నిమిత్తము, ఈ క్రింది అసంగతంగా ఉండని ఏవేని రెండు షరతులు సంతృప్తిపరచబడిన యెడల, అట్టి సేవలను స్వీకరించు వ్యక్తి పన్ను విధించబడదగిన రాజ్యక్షేత్రములో ఉండునట్లుగానే పరిగణించబడవలెను, అవేవనగా-

(ఎ) పన్ను విధించబడదగు రాజ్యక్షేత్రములో ఉండునట్లుగానే అంతర్జాలము ద్వారా సేవల స్వీకర్తచే సమర్పించిన చిరునామా యొక్క రాజ్యక్షేత్ర ప్రదేశము;

(బి) పన్ను విధించబడదగు రాజ్యక్షేత్రములో జారీ చేయబడిన క్రెడిట్‌కార్డు లేదా డెబిట్‌కార్డు లేదా స్టోరువ్యాల్యూకార్డు లేదా ఛార్జికార్డు లేదా స్మార్టుకార్డు లేదా సేవల స్వీకర్త చెల్లింపులు చేయునిమిత్తము ఉపయోగించే ఏదేని ఇతర కార్డు;

(సి) పన్ను విధించబడదగు రాజ్య క్షేత్రములో, సేవల స్వీకర్త యొక్క బిల్లులో ఉన్న చిరునామా;

(డి) పన్ను విధించబడదగు రాజ్య క్షేత్రములో, సేవల స్వీకర్తచే ఉపయోగించబడిన సాధనము యొక్క అంతర్జాల ప్రోటోకాల్ చిరునామా;

(ఇ) పన్ను విధించబడదగు రాజ్య క్షేత్రములో నిర్వహించబడినట్టి సేవల స్వీకర్త చెల్లింపు నిమిత్తము ఉపయోగించిన బ్యాంకు ఖాతా;

(ఎఫ్) పన్ను విధించబడదగు రాజ్య క్షేత్రములో సేవల స్వీకర్తచే ఉపయోగించబడిన, చందాదారు యొక్క గుర్తింపు మాడ్యూలు కార్డు యొక్క దేశపు కోడ్;

(జి) పన్ను విధించబడదగు రాజ్య క్షేత్రములో సేవల స్వీకర్తచే స్వీకరించబడిన సేవను పొందడానికి ఉపయోగించి స్థిరీకరించిన లాండ్‌లైను ప్రదేశము;

(13) ద్వంద్వపన్ను విధానము లేదా సేవల సరఫరాపై పన్ను విధించబడకుండుటకు నివారించేందుకు లేదా నియమములను ఏకరీతిగా వర్తింపజేసేందుకు, సరఫరా స్థలమును సేవను సమర్థవంతంగా ఉపయోగించు మరియు అనుభవించు స్థలముగా పరిగణించుటకు, సేవల యొక్క ఏదేని వివరణను లేదా పరిస్థితులను అధిసూచించుటకు ప్రభుత్వమునకు అధికారము ఉండవలెను.

ఆన్‌లైను సమాచారము మరియు దత్తాంశముల ప్రవేశ సౌలభ్యము లేదా తిరిగి పొందు సేవలను సరఫరాదారుచే పన్నుచెల్లించు నిమిత్తము ప్రత్యేక నిబంధన.

14. (1) పన్ను విధించబడని రాజ్య క్షేత్రములో ఉన్న ఎవరేని వ్యక్తిచే ఆన్‌లైన్ సమాచారము మరియు దత్తాంశముల ప్రవేశ సౌలభ్యము లేదా తిరిగి పొందే సేవలను సరఫరా చేసినపుడు మరియు పన్ను విధించబడని ఆన్‌లైన్ స్వీకర్త స్వీకరించినపుడు, పన్ను విధించబడని రాజ్యక్షేత్రములో ఉన్న సేవల యొక్క సరఫరాదారు అట్టి సేవల సరఫరాపై ఏకీకృత పన్ను చెల్లించుట కొరకు బాధ్యత వహించు వ్యక్తిగా పరిగణించబడవలెను:

అయితే, పన్ను విధించబడని రాజ్య క్షేత్రములో ఉన్న ఎవరేని వ్యక్తిచే ఆన్‌లైన్ సమాచారము మరియు దత్తాంశముల ప్రవేశ సౌలభ్యము లేదా తిరిగి పొందే సేవల సరఫరా చేసిన సందర్భంలో మరియు పన్ను విధించబడని ఆన్‌లైన్ స్వీకర్త స్వీకరించినపుడు అట్టి సేవల సరఫరాకు ఏర్పాట్లు లేదా సదుపాయములు సమకూర్చే పన్ను విధించబడని రాజ్య క్షేత్రములో ఉన్న మధ్యవర్తి, పన్ను విధించబడని రాజ్యక్షేత్రములో సేవల యొక్క సరఫరాదారు నుండి అట్టి సేవల స్వీకర్తగా పరిగణించబడవలెను మరియు పన్ను విధించబడని ఆన్‌లైన్ స్వీకర్తకు అట్టి సేవలను సరఫరా చేయుటలో అట్టి మధ్యవర్తి ఈ క్రింది షరతులను సంతృప్తి పరచిననే తప్ప, అవేవనగా:–

(ఎ) ప్రశ్నగతమైన సేవలను స్పష్టంగా గుర్తించడానికి వీలైన సరఫరాలో పాలుపంచుకొను అట్టి మధ్యవర్తిచే ఇన్‌వాయిసు లేదా వినియోగదారుని బిల్లు లేదా రశీదు జారీ చేసినపుడు లేదా లభ్యంగా ఉంచినపుడు మరియు పన్ను విధించబడని రాజ్యక్షేత్రములోని దాని సరఫరాదారు;

(బి) మధ్యవర్తి చెల్లింపును వసూలు చేయుటకు లేదా చెల్లింపు ప్రక్రియను పన్ను విధించబడని ఆన్‌లైన్ స్వీకర్తకు మరియు అట్టి సేవల సరఫరాదారుకు మధ్య సరఫరాలో నిమగ్నమైన మధ్యవర్తి వినియోగదారుని చార్జిలో లేదా దాని చార్జిలో పాలుపంచుకొనుటలో ప్రాధికారమివ్వనిచో ఏదేని రీతిలో బాధ్యత వహించనపుడు;

(సి) సరఫరాలో నిమగ్నమైన మధ్యవర్తి, బట్వాడాకు ప్రాధికారతమీయలేదు; మరియు

(డి) సరఫరా యొక్క సాధారణ షరతులు మరియు నిబంధనలు సేవల యొక్క సరఫరాదారుచే ఏర్పాటు చేయబడినవేగాని అందు నిమగ్నమైన మధ్యవర్తిచే ఏర్పాటు చేయబడినవిగావు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన ఆన్‌లైను సమాచారము మరియు దత్తాంశముల ప్రవేశ సౌలభ్యము లేదా తిరిగిపొందే సేవల సరఫరాదారు, ఏకీకృత పన్ను చెల్లింపు నిమిత్తము ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి సరళీకృత రిజిస్ట్రీకరణ పథకము క్రింద ఒకే రిజిస్ట్రీకరణను తీసుకొనవలెను:

అయితే, పన్ను విధించబడదగు రాజ్య క్షేత్రములో ఏదేని ప్రయోజనము నిమిత్తము పన్ను విధించబడదగు రాజ్యక్షేత్రములో ఉన్న ఎవరేని వ్యక్తి అట్టి సరఫరాదారునికి ప్రాతినిధ్యం వహించినపుడు, రిజిస్ట్రీకరణ పొంది మరియు సరఫరాదారు తరపున ఏకీకృత పన్ను చెల్లించవలెను.

అంతేకాక, అట్టి సరఫరాదారు స్వయంగా హాజరు కాలేకపోయినపుడు లేదా, పన్ను విధించబడదగు రాజ్యక్షేత్రములో ఏదేని ప్రయోజనము నిమిత్తము ప్రతినిధిని కలిగి ఉండనపుడు, ఏకీకృత పన్ను చెల్లింపు నిమిత్తము పన్ను విధించబడు రాజ్యక్షేత్రములో ఆయన ఒక వ్యక్తిని నియమించవచ్చును మరియు అట్టి వ్యక్తి అట్టి పన్ను చెల్లించుటకు బాధ్యుడై ఉండవలెను.

## అధ్యాయము - VI

## అంతర్జాతీయ పర్యాటకునికి ఏకీకృత పన్ను వాపసు చేయుట

15. భారతదేశము వెలుపలికి తీసుకొనిపోవు ఏవేని వస్తువుల సరఫరాపై భారతదేశం విడిచి వెళ్లేటపుడు పర్యాటకుడు చెల్లించిన ఏకీకృత పన్నును విహితపరచబడునట్టి రీతిలో మరియు అట్టి షరతులు మరియు సంరక్షణలకు అధ్యధీనమై ఆయనకు వాపసు చేయవలెను.

వస్తువుల సరఫరాపై చెల్లించబడిన ఏకీకృత పన్నును భారతదేశమును విడిచివెళ్ళే పర్యాటకునికి వాపసు చేయుట.

<u>విశదీకరణ</u> : ఈ పరిచ్ఛేదపు ప్రయోజనము నిమిత్తము "పర్యాటకుడు" అనగా భారతదేశములో సాధారణముగా నివశించని మరియు సహేతుకమైన వలసకానివారి ప్రయోజనము నిమిత్తము ఆరు మాసములకు మించని కాలావధి పాటు ఉండుటకు భారతదేశములోకి ప్రవేశించు వ్యక్తి అని అర్థము.

## అధ్యాయము - VII

## శూన్యరేటు చొప్పున సరఫరా

16. (1) "శూన్యరేటు చొప్పున సరఫరా" అనగా ఈ క్రింది ఏవేని వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరా అని అర్థము, అవేవనగా:-

శూన్యరేటు సరఫరా.

(ఎ) వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి ఎగుమతి; లేదా

(బి) ప్రత్యేక ఆర్థిక మండలి అభివృద్ధిదారుకు లేదా ప్రత్యేక ఆర్థిక మండలి యూనిటుకు వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరా.

(2) కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము యొక్క 17వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) యొక్క నిబంధనలకు అధ్యధీనమై, అట్టి సరఫరా మినహాయింపు సరఫరా అయినప్పటికినీ శూన్యరేటు చొప్పున సరఫరాలు చేయుట కొరకు ఉత్పాదక పన్ను యొక్క జమను వినియోగించుకొనవచ్చును.

(3) శూన్యరేటు చొప్పున సరఫరాచేయు రిజిస్ట్రీకృత వ్యక్తి, ఈ క్రింది అభిమతముల క్రింద వాపసును క్లెయిము చేయుటకు అర్హులై ఉండును, అవేవనగా:-

(ఎ) ఏకీకృత పన్ను చెల్లింపు చేయకుండా మరియు వినియోగించని ఉత్పాదక పన్ను జమ యొక్క వాపసు క్లెయిమును విహితపరచబడునట్టి షరతులు, సంరక్షణలు మరియు ప్రక్రియకు అధ్యధీనమై బాండు లేక అధీన బాధ్యత పత్రం క్రింద అతను వస్తువులు లేదా సేవలు లేదా రెండింటిని సరఫరా చేయవచ్చును.

(బి) ఏకీకృత పన్ను చెల్లింపుపై మరియు సరఫరా చేసిన వస్తువులు లేదా సేవలు లేదా రెండింటిపై చెల్లించబడినట్టి పన్ను వాపసు క్లెయిము విహితపరచబడునట్టి షరతులు, సంరక్షణలు మరియు ప్రక్రియకు అధ్యధీనమై అతను వస్తువులు లేదా సేవలు లేదా రెండింటిని కేంద్ర వస్తువులు లేదా సేవల పన్ను చట్టము యొక్క 54వ పరిచ్ఛేదపు నిబంధనలు మరియు అందుచేయబడిన నియమములను అనుసరించి సరఫరా చేయవచ్చును.

## అధ్యాయము - VIII

## పన్ను పంపకము మరియు నిధుల వినియోగము

పన్ను పంపకము మరియు నిధుల వినియోగము.

17. (1) కేంద్ర ప్రభుత్వమునకు చెల్లించబడిన ఏకీకృత పన్ను నుండి,-

(ఎ) కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము యొక్క 10వ పరిచ్ఛేదము క్రింద పన్ను చెల్లించు రిజిస్ట్రీకృతము కాని వ్యక్తికి లేదా రిజిస్ట్రీకృత వ్యక్తికి అంతర్ రాజ్య వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరాకు సంబంధించి;

(బి) ఉత్పాదక పన్ను జమకు రిజిస్ట్రీకృత వ్యక్తికి యోగ్యత లేనపుడు అంతర్ రాజ్య వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరాకు సంబంధించి;

(సి) నిర్దిష్ట కాలావధి లోపల ఉత్పాదక పన్ను జమను వినియోగించనపుడు ఒక రిజిస్ట్రీకృత వ్యక్తికి ఒక విత్తీయ సంవత్సరములో చేయబడినట్టి వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి యొక్క అంతర్ రాజ్య సరఫరాకు సంబంధించి మరియు సరఫరాచేయబడినట్టి సంవత్సరమునకు వార్షిక రిటర్నును సమర్పించవలసి ఉన్నట్టి గడువు తేదీ ముగిసినమీదట ఏకీకృత పన్ను ఖాతాలో ఉత్పాదక పన్ను మిగిలి ఉన్నపుడు;

(డి) కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము యొక్క 10వ పరిచ్ఛేదము క్రింద పన్ను చెల్లించు ఒక రిజిస్ట్రీకృతము కాని వ్యక్తి ద్వారా లేదా ఒక రిజిస్ట్రీకృత వ్యక్తి ద్వారా వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి దిగుమతికి సంబంధించి;

(ఇ) ఉత్పాదక పన్ను జమకు రిజిస్ట్రీకృత వ్యక్తికి యోగ్యతలేనపుడు వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి దిగుమతికి సంబంధించి;

(ఎఫ్) నిర్దిష్ట కాలావధి లోపల పైన చెప్పబడిన జమను వినియోగించనపుడు ఒక రిజిస్ట్రీకృత వ్యక్తి ద్వారా విత్తీయ సంవత్సరంలో వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి దిగుమతికి సంబంధించి మరియు అట్టి సరఫరాను స్వీకరించినట్టి సంవత్సరమునకు వార్షిక రిటర్ను సమర్పించవలసి ఉండునట్టి గడువు తేది ముగిసిన మీదట ఏకీకృత పన్ను ఖాతాలో ఉత్పాదక పన్ను మిగిలి ఉన్నప్పుడు,

అదేమాదిరి రాజ్యములోపలి సరఫరాపై కేంద్రపన్నుకు సరిసమానమైన రేటు చొప్పున లెక్కకట్టిన పన్ను మొత్తము కేంద్ర ప్రభుత్వమునకు పంపకము చేయబడవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద కేంద్ర ప్రభుత్వమునకు పంపకము చేయబడిన ఏకీకృత పన్ను ఖాతాలో మిగిలిఉన్న ఏకీకృత పన్ను నిల్వ మొత్తమును, ఈ క్రింది విధముగా పంపకము చేయబడవలెను,-

(ఎ) అట్టి సరఫరా జరిగిన రాజ్యమునకు; మరియు

(బి) సంఘ రాజ్య క్షేత్రములో అట్టి సరఫరా జరిగినపుడు కేంద్ర ప్రభుత్వమునకు.

అయితే, ఎవరేని పన్ను విధింపబడదగు వ్యక్తి సరఫరా చేసినట్టి స్థలమును విడిగా నిర్ధారించలేనపుడు, సదరు నిల్వ మొత్తమును ఈ క్రింది విధముగా పంపకము చేయబడవలెను-

(ఎ) ప్రతి ఒక రాజ్యమునకు; మరియు

(బి) సంఘ రాజ్య క్షేత్రములకు సంబంధించి కేంద్ర ప్రభుత్వమునకు;

విత్తీయ సంవత్సరములో అట్టి ప్రతి రాజ్యమునకు లేదా సందర్భానుసారముగా సంఘరాజ్య క్షేత్రములకు పన్ను విధింపబడదగు వ్యక్తిచే చేయబడిన మొత్తము సరఫరాలకు దామాషాలో పంపకము చేయవలెను.

అంతేకాక, అట్టి సరఫరాలను చేయు పన్ను విధింపబడదగువ్యక్తి గుర్తించడానికి వీలుకానపుడు, అవ్యవహిత పూర్వపు విత్తీయ సంవత్సరపు కాలావధిలో సంబంధిత రాజ్యము లేదా సందర్భానుసారము కేంద్ర ప్రభుత్వముచే రాజ్య పన్నుగా లేదా సంఘరాజ్యక్షేత్ర పన్నుగా వసూలుచేసిన మొత్తము దామాషాలో అన్ని రాజ్యములకు మరియు కేంద్ర ప్రభుత్వానికి సదరు నిల్వ మొత్తమును పంపకము చేయబడవలెను.

[1][(2ఎ) ఉప-పరిచ్ఛేదము (1) మరియు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద పంపకము చేయబడని మొత్తమును కౌన్సిల్ సిఫారసులపై తత్సమయమునకు తాత్కాలిక ప్రాతిపదికపై కేంద్ర ప్రభుత్వమునకు యాభై శాతము మరియు రాజ్య ప్రభుత్వములకు లేదా సంఘరాజ్య క్షేత్రములకు, సందర్భాన్నిబట్టి, యాభైశాతము రేటు చొప్పున పంపకము చేయవలెను మరియు సదరు ఉప-పరిచ్ఛేదముల క్రింద పంపకము చేయబడిన మొత్తము మీద సర్దుబాటు చేయబడవలెను.]

---

1. 2018లోని 32వ చట్టము పరిచ్ఛేదము 7 ద్వారా చొప్పించబడినది, (1-2-2019 నుండి అమలులోనికి వచ్చును).

(3) ఏకీకృత పన్ను పంపకమునకు సంబంధించి అవసరమైన మార్పులతో ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2)ల యొక్క నిబంధనలు, ఆ విధముగా పంపకము చేయబడిన పన్నుకు సంబంధించి వసూలు అయిన పంపకము యొక్క వడ్డీ, శాస్తి మరియు రాజీ మొత్తమునకు వర్తింపజేయవలెను.

(4) ఏకీకృత పన్నుగా వసూలు చేయబడిన మొత్తమును ఉప-పరిచ్ఛేదము (1) లేదా ఉప-పరిచ్ఛేదము (2) లేదా ఉప-పరిచ్ఛేదము (3) క్రింద కేంద్ర ప్రభుత్వమునకు లేదా రాజ్య ప్రభుత్వమునకు పంపకము చేయబడిన మొత్తము ఆ విధంగా పంపకము చేయబడిన మొత్తమునకు సమానంగా తగ్గించబడి మరియు కేంద్ర ప్రభుత్వమునకు పంపకము చేయబడిన సదరు మొత్తమునకు సమానమైన మొత్తము కేంద్ర పన్ను ఖాతాకు లేదా సంఘ రాజ్య క్షేత్రపు పన్ను ఖాతాకు మరియు రాజ్యమునకు పంపకము చేయబడిన సదరు మొత్తములకు సమానమైన మొత్తమును సంబంధిత రాజ్యముల రాజ్యపన్ను ఖాతాకు, విహితపరచబడినట్టి రీతిలో మరియు అట్టి సమయములోపల బదిలీ చేయవలెను.

(5) రాజ్యమునకు లేదా సందర్భానుసారముగా కేంద్ర ప్రభుత్వమునకు పంపకము చేయబడిన ఏదేని వ్యక్తికి వాపసు చేయబడదగినదిగా దరిమిలా కనుగొనబడినపుడు మరియు అట్టి వ్యక్తికి వాపసు చేయబడినపుడు ఈ పరిచ్ఛేదము క్రింద అట్టి రాజ్యమునకు లేదా కేంద్ర ప్రభుత్వమునకు అట్టి సంఘరాజ్య క్షేత్రపు ఖాతాపై చేసిన పంపకముల మొత్తము నుండి విహితపరచబడునట్టి రీతిలోను మరియు అట్టి సమయములోను తగ్గించబడవలెను.

కొన్ని మొత్తముల అంతరణ.

[1][17ఏ. ఈ చట్టము క్రింద ఏదేని మొత్తము ఎలక్ట్రానిక్ నగదు ఆవర్జా నుండి రాజ్య వస్తువుల మరియు సేవల పన్ను చట్టము లేక సంఘరాజ్యక్షేత్ర వస్తువుల మరియు సేవల పన్ను చట్టము క్రింద ఎలక్ట్రానిక్ నగదు ఆవర్జాకు అంతరణ చేసినచో, విహితపరచబడిన రీతిలో మరియు అట్టి సమయము లోపల రాజ్య పన్ను ఖాతా లేదా సంఘ రాజ్యక్షేత్ర పన్ను ఖాతాకు ఎలక్ట్రానిక్ నగదు ఆవర్జా నుండి అంతరణ చేసిన మొత్తమునకు సమానముగా ఆ ప్రభుత్వము అంతరణ చేయవలెను.]

ఉత్పాదక పన్ను జమ బదిలీ.

18. ఈ చట్టము క్రింద లభ్యమైన ఏకీకృత పన్ను జమను ఈ క్రింది చెల్లింపుల నిమిత్తము ఉపయోగించవలెను,-

(ఎ) కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము యొక్క 49వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) యొక్క నిబంధనలననుసరించి కేంద్ర పన్ను చెల్లించుటకు, ఏకీకృత పన్నుగా వసూలు చేయబడిన మొత్తము నుండి ఆ విధముగా వినియోగించబడిన ఆ జమకు సమానమైన మొత్తమును తగ్గించవలెను మరియు కేంద్ర ప్రభుత్వము ఏకీకృత పన్ను ఖాతా నుండి ఆ విధంగా తగ్గించిన మొత్తము మేరకు విహితపరచబడునట్టి రీతిలో మరియు అట్టి సమయములో కేంద్రపన్ను ఖాతాకు బదిలీ చేయవలెను.

(బి) సంఘ రాజ్య క్షేత్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము యొక్క 9వ పరిచ్ఛేదపు నిబంధనలననుసరించి సంఘ రాజ్య క్షేత్ర పన్ను చెల్లించుటకు, ఏకీకృత పన్నుగా వసూలుచేయబడిన మొత్తము నుండి, ఆ విధముగ వినియోగించబడిన జమకు సమానమైన మొత్తమును తగ్గించవలెను మరియు

---

1. 2019లోని 23వ చట్టము, పరిచ్ఛేదము 114 ద్వారా చొప్పించబడినది. (01-01-2020 నుండి అమలులోనికి వచ్చును).

ఏకీకృత పన్ను ఖాతా నుండి అట్లు తగ్గించిన మొత్తము మేరకు, కేంద్ర ప్రభుత్వము, కేంద్ర పన్ను ఖాతాకు విహితపరచబడునట్టి రీతిలో మరియు అట్టి సమయము లోపల బదిలీ చేయవలెను;

(సి) ఆయా రాజ్య వస్తువులు మరియు సేవల పన్ను చట్టము యొక్క నిబంధనలననుసరించి రాజ్య పన్ను చెల్లించుటకు, ఏకీకృత పన్నుగా వసూలుచేయబడిన మొత్తము నుండి ఆవిధముగా ఉపయోగించబడిన జమకు సమానమైన మొత్తమును తగ్గించవలెను మరియు సముచిత రాజ్య ప్రభుత్వమునకు పంపకము చేయబడవలెను మరియు కేంద్ర ప్రభుత్వము, అట్లు పంపకము చేయబడిన మొత్తము విహితపరచబడునట్టి రీతిలో మరియు అట్టి సమయము లోపల సముచిత రాజ్య ప్రభుత్వ ఖాతాకు బదిలీ చేయవలెను.

విశదీకరణ: ఈ అధ్యాయము నిమిత్తము, పన్ను విధింపబడదగు వ్యక్తికి సంబంధించి "సముచితమైన రాజ్యము" అనగా కేంద్ర వస్తువుల మరియు సేవల పన్ను చట్టము యొక్క నిబంధనల క్రింద అతను రిజిస్ట్రీకృతము కాబడిన లేదా రిజిస్ట్రీకృతము కాబడుటకు బాధ్యత వహించు రాజ్యము లేదా సంఘరాజ్య క్షేత్రము అని అర్థము.

కేంద్ర ప్రభుత్వమునకు లేక రాజ్య ప్రభుత్వమునకు తప్పుగా వసూలు చేయబడిన మరియు చెల్లించిన పన్ను.

19. (1) ఒక రిజిస్ట్రీకృత వ్యక్తి తాను అంతర్ రాజ్య సరఫరాగా పరిగణించిన సరఫరాపై చెల్లించిన ఏకీకృత పన్నును, దరిమిలా దానిని రాజ్యములోపలి సరఫరాగా తెలిసికొనిన మీదట, ఆ విధముగా చెల్లించబడిన ఏకీకృత పన్నును విహితపరచబడునట్టి రీతిలో మరియు అట్టి షరతులకు అధ్యధీనమై వాపసు మొత్తమును మంజూరు చేయబడవలెను.

(2) రాజ్యము లోపల సరఫరాగా పరిగణించి జరిపిన లావాదేవీపై కేంద్ర పన్ను మరియు రాజ్యపన్ను లేదా సందర్భానుసారముగా సంఘ రాజ్య క్షేత్రపన్నును చెల్లించిన రిజిస్ట్రీకృత వ్యక్తి, దరిమిలా దానిని అంతర్ రాజ్య సరఫరాగా తెలిసికొనిన యెడల, చెల్లించదగు ఏకీకృత పన్ను మొత్తముపై ఏవిధమైన వడ్డీని చెల్లించబడవలసిన అవసరము ఉండదు.

## అధ్యాయము - IX

## వివిధములు

కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము యొక్క నిబంధనల వర్తింపు.

20. కేంద్ర వస్తువుల మరియు సేవల పన్ను చట్టము యొక్క నిబంధనలు ఈ క్రింది వాటికి సంబంధించి ఈ చట్టపు నిబంధనలు మరియు అందుచేయబడిన నియమములకు అధ్యధీనమై,-

(i) సరఫరా పరిధి;

(ii) సమ్మిళిత సరఫరా మరియు మిశ్రమ సరఫరా;

(iii) సరఫరా సమయము మరియు విలువ;

(iv) ఉత్పాదక పన్ను జమ;

(v) రిజిస్ట్రీకరణ;

(vi) పన్ను ఇన్‌వాయిస్, జమ మరియు ఖర్చుల వివరణలు;

(vii) లెక్కలు మరియు రికార్డులు;

(viii) ఆలస్యపు రుసుము కానట్టి రిటర్నులు;

(ix) పన్ను చెల్లింపు;

(x) వసరు వద్దనే పన్ను తగ్గింపు;

(xi) వనరు వద్దనే పన్ను వసూలు;

(xii) పన్ను మదింపు;

(xiii) వాపసులు;

(xiv) ఆడిటు;

(xv) తనిఖీ, సోదా, అభిగ్రహణము మరియు అరెస్టు;

(xvi) అధ్యర్థన మరియు తిరిగి వసూలుచేయుట;

(xvii) కొన్ని సందర్భములలో చెల్లించుదాయిత్వము;

(xviii) ముందుగా ఆదేశం;

(xix) అపీళ్లు మరియు పునరీక్షణ;

xx) దస్తావేజులకు సంబంధించిన పురోభావన;

(xxi) అపరాధములు మరియు శాస్తులు;

(xxii) జాబ్ వర్కు;

(xxiii) ఎలక్ట్రానిక్ కామర్సు;

xxiv) పరివర్తనకాలిక నిబంధనలు, మరియు

(xxv) వడ్డీ మరియు శాస్తి విధింపునకు సంబంధించిన నిబంధనలతో పాటు వివిధ నిబంధనలు.

కేంద్రపన్నుకు సంబంధించి అవి వర్తించునట్లుగానే, ఈ చట్టము క్రింద అవి శాసనము చేయబడినట్లుగానే ఏకీకృత పన్నుకు సంబంధించి సాధ్యమైంత వరకు అవసరమైన మార్పులతో వర్తించవలెను.

అయితే, వనరు వద్ద పన్నును తగ్గించిన సందర్భంలో, తగ్గింపు దారుచే సరఫరా దారుకు చేయబడిన చెల్లింపు లేదా జమ నుండి రెండు శాతం రేటు చొప్పున పన్నును తగ్గించవలెను:

అంతేకాక, వనరు వద్ద పన్నును వసూలుచేసిన సందర్భంలో, పన్ను విధించబడదగు సరఫరాల నికర విలువ పై, కౌన్సిలు యొక్క సిఫారసులపై అధిసూచించబడునట్టి విధముగా నిర్వాహకుడు రెండు శాతానికి మించని రేటు చొప్పున సదరు పన్నును వసూలు చేయవలెను.

అంతేకాక ఇంకనూ, ఈ చట్టము నిమిత్తము సరఫరాదారునిచే విడిగా ప్రభారము చేయబడిన యెడల మరియు వస్తువుల మరియు సేవల పన్ను

(రాజ్యక్షేత్రములకు నష్టపరిహారము) చట్టము, ఈ చట్టము కాకుండా తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రింద విధించబడిన ఏదేని పన్నులు, సుంకములు, సెస్సులు, రుసుములు మరియు ప్రభారములు, సరఫరా విలువలో చేరియుండవలెను:

అంతేకాక, ఇంకనూ, కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము మరియు రాజ్య వస్తువులు మరియు సేవల పన్నుచట్టము లేదా సంఘ రాజ్య క్షేత్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము క్రింద విధించబడదగు శాస్తి విషయములలో, ఈ చట్టము క్రింద విధించబడదగు శాస్తి, సదరు శాస్తులు కలిపిన మొత్తముగా ఉండవలెను.

[1][అంతేకాకుండా ఇంకనూ, అపీలు ప్రాధికార సంస్థ లేదా అపీలు ట్రిబ్యునలులో అపీలును దాఖలు చేయవలసి ఉన్నప్పుడు, చెల్లించదగిన గరిష్ఠ మొత్తము వరుసగా యాభైకోట్ల రూపాయలు మరియు ఒక వంద కోట్ల రూపాయలుగా ఉండవలెను.]

21. నియమిత దినమునకు ముందుగా అట్టి దిగుమతి సేవలకు సంబంధించిన లావాదేవీలు ప్రారంభించబడినవా అనే విషయంతో నిమిత్తము లేకుండా ఈ చట్టపు నిబంధనల క్రింద నియత దినమున లేదా అటు తరువాత జరిగిన దిగుమతి సేవలపై పన్ను విధించబడదగి ఉండవలెను: నియమిత దినమున లేదా అటు తరువాత చేయబడిన దిగుమతి సేవలు.

అయితే, ప్రస్తుతము అమలునందున్న శాసనము క్రింద అట్టి దిగుమతి సేవలపై పన్ను పూర్తిగా చెల్లించబడినపుడు, ఈ చట్టము క్రింద అట్టి దిగుమతిపై ఎట్టి పన్నును చెల్లించనవసరము లేదు:

అంతేకాక, ప్రస్తుతము అమలునందున్న శాసనము క్రింద అట్టి దిగుమతి సేవలపై పన్నులో భాగము చెల్లించబడిన యెడల, ఈచట్టము క్రింద అట్టి దిగుమతిపై మిగిలిన పన్ను మొత్తమును చెల్లించబడవలెను:

**విశదీకరణ** : ఈ పరిచ్ఛేదము నిమిత్తము, అట్టి సరఫరాకు లేదా చెల్లింపుకు సంబంధించిన ఇన్‌వాయిస్ పూర్తిగా లేదా భాగతః గానీ నియత దినమునకు ముందుగా స్వీకరించిన లేదా చేయబడిన యెడల, లావాదేవీ నియమిత దినమునకు ముందుగానే ప్రారంభించబడినట్లు భావించవలెను.

22. (1) ఈ చట్టము యొక్క నిబంధనలను నెరవేర్చు నిమిత్తము ప్రభుత్వము, కౌన్సిలు యొక్క సిఫారసులపై, అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

(2) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క నిబంధనల సాధారణ వ్యాపకతకు భంగం వాటిల్లకుండా, ఈ చట్టము ద్వారా కోరిన, విహితపరచబడిన లేదా అన్ని లేదా ఏవేని విషయములకు సంబంధించి నియమములచే చేయబడవలసియుండునట్టి నిబంధనల విషయములో ప్రభుత్వము నియమములను చేయవచ్చును.

---

1. 2018లోని 32వ చట్టము పరిచ్ఛేదము 8 ద్వారా వినాయింపు చొప్పించబడినది (1-2-2019 నుండి అమలులోనికి వచ్చును).

(3) ఈ పరిచ్ఛేదము ద్వారా నియమములను చేయుటకు ఒసగబడిన అధికారములలో నియమములను లేదా వాటిలో ఏవేని ఈ చట్టము యొక్క నిబంధనలు అమలులోనికి వచ్చిన తేదీకి ముందుకానట్టి తేదీనుండి గతకాలిక ప్రభావము కలిగి ఉండే విధముగా చేయు అధికారము కూడా ఇమిడి ఉండవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ఏవేని నియమములు వాటిని ఉల్లంఘించినందులకు పదివేల రూపాయలకు మించని శాస్తికి బాధ్యత వహించవలెనని నిబంధించవచ్చును.

వినియమములు చేయుటకు అధికారము.

23. బోర్డు అధిసూచన ద్వారా ఈ చట్టమునకు మరియు అందుచేయబడిన నియమములకు సంగతముగా ఉండునట్టియు, ఈ చట్టపు నిబంధనలను నెరవేర్చు నిమిత్తము, వినియమములను చేయవచ్చును.

నియమములు, వినియమములు మరియు అధిసూచనలు పార్లమెంటు యొక్క సమక్షమున ప్రవేశపెట్టబడవలసి ఉండుట.

24. ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమము, బోర్డుచే చేయబడిన ప్రతి వినియమము మరియు ఈ చట్టము క్రింద ప్రభుత్వముచే జారీ చేయబడిన ప్రతి అధిసూచన అది చేయబడిన లేదా జారీ చేయబడిన సాధ్యమైన వెంటనే పార్లమెంటు అధివేశనములో ఉన్న సమయమున ప్రతి సదనము నందు మొత్తము ముప్పది దినముల కాలావధి పాటు ఉంచబడవలెను. అట్టి కాలావధి పైన చెప్పబడిన ఒకే అధివేశనములో గాని, రెండు లేక అంతకంటే ఎక్కువ అనుక్రమ అధివేశనములలో గాని చేరి యుండవచ్చును. దానిని అట్లు ఉంచిన అధివేశనము లేదా అవ్యవహితానంతర అధివేశనము ముగియు లోపల ఆ నియమములో లేదా వినియమములో లేదా సందర్భానుసారం అధిసూచనలో ఏదేని మార్పుచేయుటకు లేదా ఆ నియమము లేదా వినియమము లేదా అధిసూచన చేయబడరాదని ఉభయ సదనములు అంగీకరించినచో ఆ నియమము లేదా వినియమము లేదా సందర్భానుసారము అధిసూచన అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే అమలు కలిగి ఉండవలెను లేదా సందర్భానుసారము రద్దగును. అయితే ఏదేని అట్టి మార్పు లేదా రద్దు, అంతకుముందు చేయబడిన నియమము లేదా వినియమము లేదా సందర్భానుసారముగా అధిసూచన యొక్క శాసనమాన్యతకు భంగము వాటిల్లరాదు.

ఇబ్బందుల తొలగింపు.

25. (1) ఈ చట్టపు ఏదేని నిబంధనను అమలుపరచుటలో ఏదేని ఇబ్బంది ఏర్పడినచో, ప్రభుత్వము సదరు ఇబ్బందిని తొలగించు నిమిత్తము కౌన్సిలు యొక్క సిఫారసులపై అధికారిక రాజపత్రములో ప్రచురించబడిన సాధారణ లేదా ప్రత్యేక ఉత్తరువు ద్వారా, ఈ చట్టపు నిబంధనలకు నియమములు లేదా వినియమములకు అసంగతముగా లేనట్టి మరియు అందుచేయబడిన మరియు అవసరమైన లేదా యుక్తమైనట్టి నిబంధనలను చేయవచ్చును:

అయితే, ఈ చట్టము ప్రారంభమైన తేదీ నుండి [1][ఐదు సంవత్సరముల] కాలావధి ముగిసిన మీదట అట్టి ఏ ఉత్తరువును చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తరువు అదిచేయబడిన సాధ్యమైనంత వెంటనే పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షమున ప్రవేశ పెట్టబడవలెను.

---

1. 2020లోని 12వ చట్టము, పరిచ్ఛేదము 134, "మూడు సంవత్సరముల" కొరకు బదులుగా (30-6-2020 నుండి) ఉంచబడినది.